ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 03-5-2024 | సంపుటి: 17 | సంచిక: 53 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నిరాశ

**బెయిల్‌పై తీర్పు మే 6కు వాయిదా**



న్యూఢిల్లీ,మే2: దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కి వాయిదా వేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మిగతా 2లో..

## తెలంగాణలో అమిత్ షా, నడ్డాల పర్యటన



హైదరాబాద్,మే2: ఈ నెల 5 న అమిత్ షా, 6న జెపి నడ్డా తెలంగాణలో పర్యటించనున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రచార షెడ్యూల్‌ను బిజెపి విడుదల చేసింది. 5న ఉదయం 11:30 గంటలకు ఆదిలాబాద్ పార్లమెంట్ మిగతా 2లో..

# ఆదివాసులపై వివక్ష

## ఆదివాసులపై బిజెపికి ప్రేమలేదు

పోడు భూముల పరిష్కారంలో కేసీఆర్ నిర్లక్ష్యం

ఆదివాసీ మహిళ సుగుణకు టిక్కెట్ ఇచ్చాం

తుమ్మిడిహట్టిని నిర్లక్ష్యంచేసిన కేసీఆర్

టిక్కెట్ ఇవ్వకుండా సోయం బాపూరావుకు అవమానం

రిజర్వేషన్లు ఉండాలంటే.. కాంగ్రెస్ గెలవాలి

ఆదిలాబాద్ సభలో సిఎం రేవంత్ ఉద్ఘాటన





ఆసిఫాబాద్/సిద్దిపేట,మే2: బీజేపీకి ప్రేమ లేదని, వారిపై వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో సోయంబాపు రావు ఎంపీగా గెలిపిస్తే బీజేపీ ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆదివాసుల పట్ల బీజేపీకి ప్రేమ ఉంటే ఇక్కడి ఎంపీకి ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని నిలదీశారు. చివరికి సోయం బాపురావుకు బీజేపీ టికెట్ ఇవ్వకుండా అవమా నించిందని ధ్వజమెత్తారు. ఆసిఫాబాద్‌లో గురువారం రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ పాల్గొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 'జనజాతర' భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పేదోళ్లను బీజేపీ అభ్యర్థి గొడం నగేష్ అవమానిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు జిల్లా అభివృద్ధికి ఏం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి సారిగా ఆదివాసీ మహిళకు ఎంపీగా అవకాశం ఇచ్చిందని తెలిపారు. మహిళలంతా కలిసి సుగుణను ఎంపీగా గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆదిలాబాద్ పార్లమెంట్‌లో సాగునీరు, పోడు భూముల సమస్య ఉందని చెప్పుకొచ్చారు. తుమ్మడిహట్టి ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. సీసీఐ మూతపడితే కేసీఆర్, మోదీ పట్టించుకోలేదని మండిపడ్డారు. జిల్లాలో చాలా వనరులు ఉన్నా.. ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. 3నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు కులగనణ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలియచేశారు. బీజేపీ పార్టీపై విమర్శలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో రాజ్యాంగాన్ని మర్చేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. మిగతా 2లో..

## అభ్యర్థుల్లో టెన్షన్.... టెన్షన్..!

### పోటాపోటీగా ఎన్నికల ప్రచారం

**ఎన్నికల్లో గెలుపోటములు సహజమే. కానీ తక్కువ మెజార్టీతో ఓడిపోవాలని, ఎక్కువ మెజార్టీతో గెలవాలని ఆయా పార్టీల అభ్యర్థులు ప్రయత్నాలు ప్రచారాలు చేయడం మాములే. మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైందనే చెప్పొచ్చు. ముఖ్యంగా మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులైన బలరాం నాయక్, కవిత, సీతారాం నాయక్ లు ఒక దఫా ఎంపీగా గెలిచిన వారే కావడం విశేషం. ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం అగ్ర నేతలు సైతం జోరుగా ప్రచారం నిర్వహించారు.**

### హాజరైన అగ్ర నేతలు

- -కాంగ్రెస్ నుంచి సియం రేవంత్ రెడ్డి
- -బిజెపి నుంచి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా
- -బిఆర్ఎస్ నుంచి మాజీ సియం కేసీఆర్ హాజరు

ఎవరికీ వారే అనుకూలంగా ప్రచారం...?

- -ఓటర్లను ఆకర్షించేందుకు విశ్వ ప్రయత్నాలు
- -ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇక్కడి నుంచి గెలిచినవారే..!
- -అభ్యర్థులకు ప్రజలతో సత్సంబంధాలు ఉన్నవారే
- -ప్రజలు ఎవరిని ఆదరించేనో..!
- -ఏ నేతకు అండగా నిలిచేనో..!

ఇల్లందు, మే 2, ప్రజాజ్యోతి: కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామినేషన్ రోజు హాజరై ఏర్పాటు చేసిన బహిరంగ సభలోఅసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాష్ట్రం ఏర్పడిన సుమారుగా 4 నెలల కాలంలో దాదాపుగా హామీలను అమలు చేశామని మిగిలిన హామీలను ఆగస్టు 15 లోపు అమలు చేస్తామని కోరారు. ప్రజల చేత ఏర్పడిన ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలిచి కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని అయ్యేందుకు సహకరించాలని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం మహబూబాబాద్ పార్లమెంటు అభివృద్ధికి చేసింది శూన్యమని, రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా మిగతా 12లో..

## గుజరాత్ పెత్తనం.. తెలంగాణ ఆత్మగౌరవం

ఎన్నికల్లో కొత్త ఎత్తుగడలు, వ్యూహాలతో రేవంత్

మోడీకి సవాళ్లు విసురుతున్న సిఎం రేవంత్

నేడు ప్రత్యేక మేనిఫెస్టో ఆవిష్కరణ

హైదరాబాద్,మే2: తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. అదీ గుజరాత్ పెత్తనం ఏంటన్నదానిపైన. ఇటీవల ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో నాగడ్డపై వచ్చి..నన్నే బెదరిస్తారా అంటూ హూంకరించారు. ఇకపోతే తెలంగాణలో బిజెపితో పరమాదం ఉందని గుర్తించిన రేవంత్ రెడ్డి దానిని ఎదుర్కొనేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. అందుకే ఢిల్లీ పోలీసుల కేసుతో బిజెపిని ఇరుకున పెట్టేందుకు ఘాటుగానే స్పందిస్తున్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణకు ప్రత్యేక మ్యానిఫెస్టోను మిగతా 12లో..



# మా ఫిర్యాదులపై పట్టింపు లేదు

## కేంద్రం చేతిలో కీలుబొమ్మగా ఈసీ

కేసీఆర్ బస్సుయాత్రతో కాంగ్రెస్, బిజెపిల్లో దడ

అందుకే ఆగమేఘాల మీద 48గంటల నిషేధం

రేవంత్ భాషపై ఫిర్యాదు చేసిన చర్యల్లేవ్

మీడియా సమావేశంలో కేటీఆర్



హైదరాబాద్,మే2: బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభంతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఆ రెండు పార్టీలు ఓర్వలేక పోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే మోడీ, రేవంత్ ఒక్కటై ఇసితో నిషేధం విధించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన పరుష పదజాలం మీద ఎన్నికల సంఘానికి 8 ఫిర్యాదులు ఇచ్చాం. కానీ చర్యల్లేవు. కేసీఆర్‌ను ఉరితీస్తాం.. లాగుల తొండలు వదులుతాం.. ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదు.. కేసీఆర్ తల నరకండి.. కేసీఆర్ మిగతా 2లో..

## నేటిరాత్రికి తిరిగి కేసీఆర్ బస్సు యాత్ర

రామగుండంలో రాత్రి 8గంటలకు రోడ్‌షో

నేటినుంచి వరుసగా ప్రచార షెడ్యూల్

హైదరాబాద్,మే2: బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం 8 గంటలకు ఈసీ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో గులాబీ బాస్ మిగతా 12లో..



## కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేయత్నం

నీరుగార్చిన ఫోన్‌ట్యాపింగ్ కేసు

కేసీఆర్ పంథాలోనే సిఎం రేవంత్

బీజేపీ నేత బండి సంజయ్ ఆరోపణలు



హైదరాబాద్,మే2: ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై అరెస్టులు, రిమాండ్‌లు అన్నీ జరిగాయని తెలిపారు. తీవ్రమైన ఈ కేసును మిగతా 12లో..

## ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్

**9వరకు నామినేషన్ల స్వీకరణ**

హైదరాబాద్,మే2: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్లు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 27న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్లు లెక్కించనున్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది మిగతా 12లో..

## ముగ్గురి అరెస్ట్

**అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసు**
**కాంగ్రెస్ సోషల్ మీడియాకు చెందిన ముగ్గురి అరెస్ట్**
**సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు**

హైదరాబాద్,మే2: బీజేపీ అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో హైదరాబాద్ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జ్ మన్నే సతీష్ తో పాటు నవీన్, తస్లీమాలను అరెస్ట్ చేశారు. బీజేపీ నేత ప్రేమేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఢిల్లీ పోలీసుల నోటీసుల కంటే ముందే హైదరాబాదులో కేసు నమోదైంది. మిగతా 12లో..

## తెలంగాణలో ట్రిబుల్ ఆర్ ట్యాక్స్

రియల్టర్ల నుంచి నేరుగా వసూళ్లు

బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి

సిఎం రేవంత్‌పై బిజెపి నేత విమర్శలు

హైదరాబాద్,మే2: లోక్‌సభ ఎన్నికల తేదీ సమీపిస్తున్న వేళ అధికార కాంగ్రెస్, విపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఆరోపణలు ప్రత్యారోపణలు, విమర్శలు -ప్రతి విమర్శల



తో తెలంగాణలో ఎన్నికల వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రియల్టర్లు, బిల్డర్ల నుంచి ఆర్‌ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని మిగతా 12లో..

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు

**4వ తేదీ వరకు గడువు పెంపు**

హైదరాబాద్,మే2: ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన ఫీజు గడువును తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. వాస్తవానికి గురువారంతో ఈ గడువు ముగియగా.. విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గడువును మిగతా 12లో..

## 6న తాండూరులో ప్రియాంక ప్రచారం

హైదరాబాద్,మే2: ఎన్నికల ప్రచారం నిమిత్తం కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ తెలంగాణకు రానున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాన్ని అనుసరిస్తూ కాంగ్రెస్ కీలక నేతలతో రాష్ట్రంలో ప్రచారాన్ని నిర్వహిస్తోంది. అందులో భాగంగానే కాంగ్రెస్ కీలక నాయకురాలు ప్రియాంక గాంధీ తెలంగాణలో ప్రచారం చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే మే 6వ తేదీన తాండూరు పట్టణంలో భారీ సభను మిగతా 12లో..

# సంపాదకీయం

## విద్వేష రాజకీయాలు సరికాదు !

అన్ని పార్టీలది ఒకటే దారి. ఎన్నికల్లో ఓట్లు సంపాదించడం కోసం ఎదుటిపార్టీలపై బురదజల్లడం. లేని ఆరోపణలు చేయడం. విద్వేష ప్రసంగాలు చేయడం. ఈ కారణంగానే కెసిఆర్‌పై ఎన్నికల సంఘం 48 గంటల ప్రచార నిషేధం విధించింది. నిజానికి విద్వేష ప్రసంగాలు చేసే నాయకుడు ఎవరైనా నిషేధం విధించాలి. ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు, ప్రజలకు ఏం చేయబోతున్నమో చెప్పాలే తప్ప..విద్వేష, అనవసర అపోహలు కలిగించే ప్రయత్నాలు చేయడం సరికాదు. ఇందులో రాజ్యాంగ సవరణ, రిజర్వేషన్ల రద్దు, వారసత్వ హక్కులపై పన్ను,ఎపిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి ఎన్నో అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇవన్నీ కూడా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు, ఎదుటి పక్షాన్ని ఇరకాటంలో పెట్టడానికి మాత్రమే పనికి వస్తాయి. ఇవేవీ అంత సులువుగా కార్యరూపం దాల్చే అంశాలు కావు. నిజానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యా కూడా ప్రచారంలో ప్రస్తావనకు రావడం లేదు. ప్రజల సమస్యలను విడిచి రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా ఎన్నికల ఎజెండాను సెట్ చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ప్రజలు గుర్తించాలి. ఇకపోతే కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే బుజ్జగింపు రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీ కరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. ఇలా చేసే దేశ విభజన జరిగిందన్న విషయాన్ని మరచి పోరాదు. ఏ వర్గాన్నయినా మచ్చిక చేసుకునే క్రమంలో భ్రమలు కల్పించే ప్రయత్నాలు ఎవరు చేసినా నేరంగానే చూడాలి. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్చిన్నం అయ్యింది. విభజన జరిగింది. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వంద్వంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తిచూపాల్సిందే. మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతిలో భాగంగా చూడాలి. బిసిలు, నిమ్న కులాలను కూడా జనజీవన స్రవంతిలో కలిసి పోయేలా చూడాలే తప్ప వారిని వేరుగా చేసి చూసే రాజకీయాలను తిప్పికొట్టాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం తప్పుకాక మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో రాజకీయాలు చేయడం మానాలి. పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలు, ప్రకటనలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే విపరీత పరిణామాలు రావచ్చు. భారతదేశంలో మాత్రమే ప్రజలంతా కలసిమెలసి జీవించే విధంగా ముందుకు సాగుతున్నారు.ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. భాజపా వ్యతిరేక గళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనారిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉంది. ఎంతసేపు ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మ గా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని దుయ్యబడుతున్న తీరు సరికాదు. సమస్యలపై నిలదీయాల్సిన పార్టీలు, లేదా నేతలు రాజకీయ స్వలాభం కోసం బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మానుకోవాలి. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణిని విడనాడాలి. హిందువులు ఏదైనా చేస్తే దానిని తీవ్రంగా పరిగణించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండిం చడంలో నాలుకలు మడతపడేస్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో ఆయా పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా ఉండాల్సిందే. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహి స్తోందని.. గత తొమ్మిళ్లలో మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగి పోయాయని అంటున్న వారు ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. ఇవన్నీ పక్కన పెట్టి దేశంలో లేని సమస్యలను ఎజెండాగా చేసి ప్రచారం చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఈ జాడ్యం నుంచి బయటపడాలి. ప్రజలకు తాయిలాలు ప్రకటించడం, భావోద్వేగాలు రెచ్చగొట్టడం పక్కన పెట్టాలి. కేవలం ప్రజా సమస్యలు, దేశ సమస్యలు ఎజెండాగా ఎన్నికల్లో ప్రచారం చేయాలి. అప్పుడే వశ్వసనీయత ఉంటుంది. అందుకు అన్ని పార్టీలు ముందుకు రావాలి. భావోద్వేగాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు బిజెపి కావచ్చు,కాంగ్రెస్ కావచ్చు.. ఇతర పార్టీలు కావచ్చు.. చేయరాదు. ఇలాంటి వాటిని ఇసి తీవ్రంగానే పరిగణించాలి. అలాంటి వారిని కెసిఆర్ లాగా ప్రచారానికి దూరం చేయాలి.



## మా ఫిర్యాదులపై పట్టింపు లేదు

మొదటిపేజీ తరువాయి..

తల తెగ్గోయండి అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ మాటలు ఎన్నికల సంఘానికి నీతిసూక్తులు, సుభాషితాల్లాగా వినబడుతున్నట్లుంది. ఈ మాటలు ఈసీకి వినిపించవు. అదే కేసీఆర్ నేతన్నలు, రైతుల పక్షాన మాట్లాడితే గట్టిగా ఒక్క మాట మాట్లాడితే.. 48 గంటల నిషేధం విధించారు అని కేటీఆర్ తెలిపారు. బడా భాయ్.. చోటా భాయ్ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పని చేయకపోతే.. తామిచ్చిన 27 ఫిర్యాదులపై స్పందించాలి. రేవంత్ మీద 8, మరో 19 ఫిర్యాదులు మిగతా పార్టీ నాయకులు, వారి వైఖరి మీద ఈసీకి ఫిర్యాదు చేశాం. ఒక్కటంటే ఒక్కదాని మీద కూడా చర్య లేదు. కొండా సురేఖకు మందలింపు తప్ప ఒక్కటంటే ఒక్క చర్య లేదు. వారి ప్రచారాన్ని నిషేధించలేదు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే కాంగ్రెస్‌కు, బీజేపీకి దడ పుట్టింది. స్టేట్‌లో ఇంటెలిజెన్స్ రిపోర్ట్, కేంద్రంలో ఐబీ రిపోర్టు ఎప్పటికప్పుడు ఇస్తున్నాయి. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంచి స్పందన వస్తుందని ఆ పార్టీలకు కంటగింపుగా మారింది. 2014లో బడా భాయ్ చేసిన మోసం, 2023లో చోటా భాయ్ చేసిన మోసాన్ని పూసగుచ్చినట్టు ప్రజలకు వివరిస్తుంటే.. తట్టుకోలేక ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇది ఒక పన్నాగం అనేది పార్టీ స్థిరమైన అభిప్రాయం అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రకు జనస్పందన చూసిన తర్వాత రెండు పార్టీలకు నిద్ర పట్టడం లేదు. 8 -12 సీట్లు బీఆర్‌ఎస్‌కు వస్తున్నాయని సర్వేలు వస్తున్నాయి. మొన్నటి దాకా బీఆర్‌ఎస్‌ను ఒక్క సీటు కూడా గెలవనివ్వం అని అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర తర్వాత వస్తున్న స్పందనను జీర్ణించుకోలేక ఇద్దరు కూడబలుక్కొని కేసీఆర్‌ను ప్రజల వద్దకు వెళ్లనీయకుండా ఆపడం అప్రజాస్వామిక చర్య. ప్రజలు దీనికి ఓటుతోనే సమాధానం చెప్తారని అనుకుంటున్నాను అని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి ఇంకా చండాలంగా మాట్లాడారు. ఆ మాటలు మేం అనేందుకు సిగ్గు అనిపిస్తుంది. ఆయన మాటలపై ఫిర్యాదు చేస్తే.. గోడకు చెప్పుకున్నట్టే ఉంది కానీ ఈసీ నుంచి స్పందన లేదు. కానీ కేసీఆర్ పట్ల రాకెట్ వేగంతో స్పందించి నిషేధం విధించారు. మీది నిజంగా స్వయం ప్రతిపత్తి సంస్థ అయితే.. ఎందుకు మోదీ మీద చర్యల్లేవు. మోదీకి నోటీసులు ఇవ్వాలంటే ఎందుకు వణకి చచ్చిపోతున్నారు. నడ్డాకు ఎందుకు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి విషయంలో మీ గొంతు ఎందుకు పెగడలం లేదు..? 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారాన్ని నిషేధించొచ్చు కానీ కేసీఆర్ తయారు చేసిన సైన్యాన్ని మీరు అడ్డుకోలేరు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం నడుస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న మోదీకి, అమిత్ షాకు నోటీసులు జారీ చేయరు. కానీ ఆవేదనతో మాట్లాడిన కేసీఆర్‌కు మాత్రం నోటీసులు జారీ చేసి, 48 గంటల పాటు ప్రచారంపై నిషేధం విధించారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ రాష్ట్రంలో, దేశంలో ఉన్న పరిస్థితులు చూస్తుంటే.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, వారు తీసుకున్న నిర్ణయాలు దానికి అనుగుణంగా జరిగిన నియామకాలు, స్వయం ప్రతిపత్తి సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని ఆటాడిస్తున్నట్లు స్పష్టమవుతుంది. చివరకు ఎన్నికల కమిషన్ కూడా బీజేపీ కనుసన్నల్లో నడుస్తోంది. ఇందులో ఎలాంటి రెండో ఆలోచన, అభిప్రాయం తమకు లేదు. దేశంలో బీజేపీ వాళ్లు జాతులు, మతాల ఆధారంగా.. ప్రధాని, హోం మంత్రి మత వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన, విద్వేషాన్ని రెచ్చగొట్టేలా దారుణమైన వ్యాఖ్యలు చేసినా, ప్రత్యర్థ పార్టీలను బీజేపీ నాయకులు బండబూతులు తిడుతున్నా.. వాళ్ల బీజేపీ4ఇండియా అఫిషియల్ ట్విట్టర్ ముస్లింలపై విషం చిమ్ముతూ.. ప్రచారం చేస్తున్నా ఒక్క చర్య లేదు. కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు అని కేటీఆర్ తెలిపారు. ఇటీవలే మోదీ దారుణంగా మాట్లాడారు. ఈ దేశంలో ముస్లింలే ఎక్కువ పిల్లలు కంటారని, వేరే వారు అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు దోచి, పంచి పెడుతారని ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే దాదాపు 25 వేల మంది పౌరులు ఎన్నికల కమిషన్‌కు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. కానీ కనీసం మోదీకి నోటీసు కూడా ఇవ్వలేదు. చర్యలు తీసుకోవడం లేదు. మోదీకి భయపడ్డ ఎన్నికల సంఘం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు నోటీసులు జారీ చేశారు. మోదీ వ్యాఖ్యలపై నడ్డా జవాబు ఇవ్వాలని తలాతోక లేని నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంది అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎన్నికల్లో దేవుడిని, మతాన్ని ఇన్‌వాల్వ్ చేయడం నేరం. అమిత్ షా శ్రీరాముడి బొమ్మ పట్టుకుని ఎన్నికల ప్రచారం చేశారు. దీనిపై కూడా ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అయినా ఉలుకు పలుకు లేదు. బీజేపీ అభ్యర్థి అరుణ్ గోవిల్ గతంలో రామాయణం సిరీయల్‌లో రాముడి పాత్ర పోషించారు. ఆయన రాముడి ఫొటోతో ప్రచారం చేశారు. చర్య, నోటీసులు లేవు. బీజేపీ4 ఇండియా అఫిసియల్ ట్విట్టర్‌లో రాముడి ఫోటో పెట్టి మీ ఓటును బీజేపీకి వేయాలని ప్రేరేపిస్తున్నారు. మోదీ విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసినా, హోం శాఖ మంత్రి రాముడి ఫొటో పట్టుకుని ఓట్లు అడిగానా ఉలుకు పలుకు లేదు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, హిందూ ముస్లింలను విడదీసేలా బీజేపీ4ఇండియా దాడి చేసినా ఎన్నికల కమిషన్ మేల్కోవడం లేదన్నారు కేటీఆర్.

## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నిరాశ

మొదటిపేజీ తరువాయి..

ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని జడ్జి కావేరి బవేజా గురువారం ప్రకటించారు. కాగా ఇదివరకే కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఏప్రిల్ 22న తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. గురువారం జైలా లేదా బెయిలా అనేది తేలుతుందని అంతా భావించారు. కానీ కవితను



నిరాశకు గురిచేస్తూ తీర్పును మరోసారి కోర్టు వాయిదా వేసింది. మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలని, అరెస్ట్ నుంచి విచారణ వరకు కవితకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవని వాదనలు కవిత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ పార్టీకి స్టార్ క్యాంపైనర్‌గా ఉన్నందున ఎన్నికల్లో ప్రచారం కోసం బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు అరెస్ట్ అవసరం లేదని, కవిత అరెస్టుకు సరైన కారణాలు లేవని, మహిళగా ఆరోగ్యపరమైన కారణాలు పరిగణలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కవిత న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తిగా ఉన్నారని సీబీఐ తరపు లాయర్లు వాదించారు. ఈ కేసుకు సంబంధించి చాలా విషయాలు కవితకు తెలుసునని, ఇతరులు ఇచ్చిన స్టేట్‌మెంట్స్, ఆధారాలపై ఆమెను విచారించినా నిజాలు చెప్పడం లేదని కోర్టుకు సీబీఐ న్యాయవాదులు తెలిపారు. హై పొలిటికల్ పవర్ ఉన్న కవిత ఈ కేసు దర్యాప్తును ఆధారాలు సాక్ష్యాలను ప్రభావితం చేయగలరని బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ వాదించింది. ఇంతకు ముందు ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కే కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 7వ తేదీ వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 15న ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## ఐదేళ్ల పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాం

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జగన్ పాలన
### అధికారంలోకి వచ్చాక మరింత సమర్థంగా కార్యక్రమాలు
### స్టార్ క్యాంపెయినర్లతో ఇంటింటి ప్రచారాం: సజ్జల

అమరావతి,మే2 : ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయటంలో భాగంగా ఃజగన్ కోసం సిద్ధంః పేరుతో నూతన కార్యక్రమానికి తమ పార్టీ తరపున శ్రీకారం చుట్టామని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటికే ఃసిద్ధంః పేరిట బహిరంగ సభలు, ఃమేమంతా సిద్ధంః పేరుతో బస్సు యాత్రలను తమ పార్టీ అధినేత, సిఎం వైఎస్ జగన్ పార్టీ క్యాడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైసిపి ప్రభుత్వ పాలన ఈ ఐదేళ్లకాలంలో సాగిందన్నారు. రాబోయేకాలంలో తిరిగి ప్రభుత్వ పగ్గాలు చేపట్టడం ద్వారా సమర్థవంతమైన, దీనికంటే మరింత మెరుగైన పరిపాలన అందిస్తామన్నారు. సిఎం వైస్ జగన్ ఆవిష్కరించిన వైసిపి మేనిఫెస్టోలో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామనేది సవివరంగా తెలియజేశామన్నారు. వైసిపి మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లడమే లక్ష్యంగా ఃఃజగన్ కోసం సిద్ధంఃః కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తాజాగా పార్టీ అధ్యక్షులు, సీఎం జగన్ ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోను వైయస్ఆర్‌సీపీ స్టార్ క్యాంపెయినర్లతో కలిసి నేతలు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గనున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా.. ఇప్పటికే 2019 మేనిఫెస్టోలోని వాగ్దానాలను 99 శాతం నెరవేర్చి ప్రజల్లో స్థిరమైన నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఏర్పరుచుకున్న వ్యక్తి సీఎం జగన్ అని చెప్పారు.



గురువారం నుంచి చేపట్టబోయే ఃఃజగన్ కోసం సిద్ధంఃః కార్యక్రమం ద్వారా స్టార్ క్యాంపెయినర్లు, పార్టీ అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలు మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లి వివరించనున్నారని వెల్లడించారు. ఏపీలో గత ఐదేళ్లలో 87 శాతం పేదలకు పథకాలు అందాయని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. 2019-24 మధ్య అమలు చేసిన సంక్షేమం.. ఈ దఫా అధికారంలోకి వస్తే కొనసాగిస్తామని సీఎం జగన్ చెప్పారో వాటిని వివరిస్తారు. గురువారం నుంచి అన్ని నియోజకవర్గాల్లో ఇంటింటికి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యిందన్నారు. ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఏం చేయబోతుందనేది తెలియజేసేందుకు క్యాలెండర్ రూపంలో మేనిఫెస్టోను ఇంటింటికీ అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం వివరాలు ఆ క్యాలెండర్‌లో పేర్కొన్నామన్నారు. చంద్రబాబులాగా మేనిఫెస్టోను పక్కన పడేసే విధంగా కాకుండా.. ఒక ప్రామాణికంతో రికా÷-దర్గ÷డ్‌గా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. తమ మేనిఫెస్టో హామీలను అమలు చేయకపోతే నిలదీసే హక్కు ప్రజలకు ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ తరఫున 12 మంది స్టార్ క్యాంపెయినర్లను ఎంపిక చేశామన్నారు. వివిధ సామాజిక వర్గాల నుంచి వీళ్లను ఎంపిక చేసి ఈసీకి అందజేశామని సజ్జల తెలిపారు. ఇతర పార్టీలకు ఉన్నట్లు వైయస్ఆర్సీపీకి సినీ హిరోలు స్టార్ క్యాంపెయినర్లుగా లేరని, పేదలే వైసీపీ స్టార్ క్యాంపెయినర్లని, వివిధ పేద వర్గాలనుంచి 12 మందిని ఎంపిక చేశామన్నారు. ఈ 12 మంది పేర్లు ఈసీకు కూడా సమర్పించినట్లు వెల్లడించారు.

## 6లక్షల ఉద్యోగాలు తొలగించారు

### మోదీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,మే2: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లు తొలగించాలని నరేంద్ర మోదీ కుట్రకు తెరలేపారని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ప్రభుత్వ ఉద్యోగాలు లేవు, ఉన్న రిజర్వేషన్లను తొలగిస్తున్నారు. దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగతుల నుంచి రిజర్వేషన్లు లాక్కొనేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రైవేటైజేషన్ పేరుతో బడుగుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తుంది అని' రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. '2013లో 14 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉండేవి. 2023కు వచ్చే సరికి ఆ ఉద్యోగాల సంఖ్య 8.4 లక్షలకు చేరుకున్నాయి. బీఎస్ఎన్ఎల్, సెయిల్, బీహెచ్ఈఎల్ తదితర కంపెనీల నుంచి దాదాపు 6 లక్షల ఉద్యోగులను తొలగించారు.

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

**ఇ-టెండర్ కోరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)**
PUB/0400

భారత రాష్ట్రపతి తరఫున CE/C-II/SC, CE/C-III /SC & CE/C-V/ SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ఎస్‌సి రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనులకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.: 01 **ఎన్ఐటి నం.** 13-CAO-C-SC-2024 తేది: 06/04/2024 **పని పేరు:** నాందేడ్ డివిజన్ - SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-KZJ-BPQ సెక్షన్ - (ఎ) మహారాష్ట్ర రాష్ట్రంలోని బల్లార్షా (BPQ) - మాణిక్‌ఘర్ (MAGH) సెక్షన్ (బి) తెలంగాణ రాష్ట్రం -అడిషనల్ క్వాంటిటీ సప్లయింగ్ మరియు స్టాకింగ్ మిషన్ క్రష్డ్ క్లీన్, హార్డ్, యాంగులర్ మరియు డ్యూరబుల్ స్టోన్ బల్లాస్ట్-ఆర్ఇజి లోని రేచ్ని రోడ్ (RECH) - బెల్లంపల్లి (BPA) సెక్షన్ మధ్య కమీషనింగ్ ఆఫ్ సెక్షన్లలోని కాజీపేట - బల్లార్షా స్టేషన్లు - లాస్ట్ మైల్ కనెక్టివిటీ పనులు మధ్య ఎలక్ట్రిఫికేషన్‌తో థర్డ్ లైన్ యొక్క నిర్మాణ ప్రతిపాదన. **అంచనా వ్యయం:** రూ. 2,79,42,174.00, **బయానా:** రూ. 2,89,700.00/-, **పూర్తి చేయు కాలం:** 05 (ఐదు) నెలలు, **తెరచు తేది:** 14.05.2024 15.00 గం.లకు

క్ర.సం.: 02 **ఎన్ఐటి నం.** 14-CAO-C-SC-2024 తేది: 06/04/2024 **పని పేరు:** నాందేడ్ డివిజన్ - SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-కోటిపల్లి-నర్సాపూర్ న్యూ బీజీ లైన్ - 1. ఇంతకుముందు సేకరించిన రైల్వే భూమి యొక్క రైల్వే భూమి సరిహద్దులు యొక్క మార్కింగ్ మరియు ఐడెంటిఫికేషన్ ప్రతిపాదన. 2. వశిష్ఠ బ్రిడ్జ్ ఎ2 నుండి నర్సాపూర్ అనగా కి.మీ. 92.0 నుండి మరియు కి.మీ. 101/0 కోటిపల్లి నుండి అమలాపురం అనగా కి.మీ. 45/0 నుండి కి.మీ. 58/0 (గౌతమి బ్రిడ్జ్ మినహా) యొక్క రైల్వే బౌండరీకి ఇరువైపులా బార్బ్‌డ్ వైర్ ఎలాంగ్ ఐడెంటిఫైడ్ మరియు ఆర్‌సిసి పోస్ట్‌లతో ల్యాండ్ బౌండరీ ఫెన్సింగ్ యొక్క ఫిక్సింగ్ **అంచనా వ్యయం:** రూ. 3,82,49,456.80, **బయానా:** రూ. 3,41,300.00/-, **పూర్తి చేయు కాలం:** 06 (ఆరు) నెలలు, **తెరచు తేది:** 14.05.2024 15.00 గం.లకు

క్ర.సం.: 03 **ఎన్ఐటి నం.** PMS-04-CAO-C-SC-2024 తేది: 23/04/2024 **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- నాందేడ్ డివిజన్ - దక్షిణ మధ్య రైల్వే యొక్క నాందేడ్ డివిజన్‌లోని ఔరంగాబాద్-అంకాయ్ డబ్లింగ్‌తో కనెక్షన్‌లో ఎలక్ట్రిఫికేషన్ మరియు సిగ్నలింగ్ పనులు కలుపుకుని కి.మీ. 113.15 (Ch 113150) (అనగా 44.14 కి.మీ.) వద్ద కి.మీ. 69.01 (Ch 69010) & ఔరంగాబాద్ స్టేషన్ (కలుపుకొని) వద్ద కరెంజిగాన్ స్టేషన్ (కలుపుకుని) మధ్య మరియు కి.మీ. 69.01 (Ch 69010) (అనగా 53.01 కి.మీ) వద్ద కి.మీ. 16.00 (Ch 16000) & కరెంజిగాన్ స్టేషన్ (మినహా) వద్ద అంకాయి స్టేషన్ (మినహా) మధ్య ట్రాక్ యొక్క డబ్లింగ్ ప్రతిపాదన నిర్మాణం కొరకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పిఎంఎస్) ఏర్పాటు కొరకు అథారిటీ ఇంజినీర్ యొక్క అపాయింట్‌మెంట్ **అంచనా వ్యయం:** రూ. 13,10,79,000.00, **బయానా:** రూ. 8,05,400.00/-, **పూర్తి చేయు కాలం:** 27 (ఇరవై ఏడు) నెలలు, **తెరచు తేది:** 30/05/2024 15.00 గం.లకు.

క్ర.సం.: 04 **ఎన్ఐటి నం.** PMS-05-CAO-C-SC-2024 తేది: 23/04/2024 **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్: నాందేడ్ డివిజన్ - మహారాష్ట్ర రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే యొక్క నాందేడ్ డివిజన్‌లోని పర్భాణి-పర్లి డబ్లింగ్ ప్రాజెక్ట్‌తో కనెక్షన్‌లోని సిగ్నలింగ్ పనులు మరియు ఎలక్ట్రిఫికేషన్ కలుపుకుని పర్భాణి నుండి పర్లి స్టేషన్లు (58.06 కి.మీలు) (కి.మీ. 292.075 నుండి కి.మీ. 298.85=6.775 కి.మీ. గంగఖేడ్ యార్డ్ మినహా) పర్భాని నుండి ట్రాక్ యొక్క డబ్లింగ్ ప్రతిపాదిత నిర్మాణం కొరకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పిఎంఎస్) ఏర్పాటు కొరకు అథారిటీ ఇంజినీర్ యొక్క అపాయింట్‌మెంట్ **అంచనా వ్యయం:** రూ. 9,22,23,600.00, **బయానా:** రూ. 6,11,100.00/-, **పూర్తి చేయు కాలం:** 30 (ముప్పై) నెలలు, **తెరచు తేది:** 30/05/2024 15.00 గం.లకు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ https://ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2. టెండరుదారు టెండరు ముగింపు కాలం పదిహేను రోజుల వ్యవధిలో మాత్రమే వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను.
3. టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) కొరకు టెండరు దాఖలు ప్రారంభ కాలం తేది వరకు గమనించగలరు.

A0516 **చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/ నిర్మాణం, సికింద్రాబాద్**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in http://www.scr.indianrailways.gov.in దర్శించండి

## తెలంగాణలో అమిత్ షా, నడ్డాల పర్యటన



మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గం సిర్పూర్ కాగజ్‌నగర్ లో బహిరంగ సభలో అమిత్ షా పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ నిజామాబాదులో బహిరంగ సభకు విచేస్తారు. సాయంత్రం 4 గంటలకు మల్కాజ్ గిరి లోక్ సభ ఎన్నికల ప్రచారంలో అమిత్‌షా పాల్గొననున్నారు. ఈ నెల 6న బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా 11 గంటలకు పెద్దపల్లిలో మధ్యాహ్నం 1గంటకు, భువనగిరిలో మధ్యాహ్నం 3.30 గంటలకు నల్గొండలో జరగనున్న బహిరంగ సభలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

## ఆదివాసులపై వివక్ష

మొదటిపేజీ తరువాయి..

ఈ దేశంలో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని విమర్శించారు. అందుకే 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు చేయలేదని తెలిపారు. రిజర్వేషన్లు రద్దు చేయాలన్న రహస్య



ఒప్పందం నడిచిందని అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 8 రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అన్నారు. ఓటు వేసి రిజర్వేషన్ ను రద్దు చేయించుకుంటారా అని ప్రజలను అడిగారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలన్న కుట్ర బీజేపీ చేస్తుందని ఆరోపించారు. ఇవి మాట్లాడితే తనపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తుందని రిజర్వేషన్లు ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. కేసీఆర్ మోదీ తెలంగాణకు ఏం చేయలేదని ఆరోపించారు. సోయం బాపూరావును ఎంపీగా గెలిపిస్తే ఆదిలాబాద్ కు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. ఆదిలాబద్ పార్లమెంట్ సీటును ఏ పార్టీ కూడా ఇంత వరకు మహిళకు ఇవ్వలేదని ఫస్ట్ టైం సోనియా గాంధీ ఆత్రం సుగుణకు ఇచ్చారని ఆమెను భారీ మెజారిటీతోని గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోను ఐదు గ్యారెంటీలు అమలు చేశామని తెలిపారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని సీఎం రేవంత్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. మెదక్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ గెలవబోతోందంటే దానికి కార్యకర్తలే కారణమన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా సిద్దిపేటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సిద్దిపేటను 45 ఏళ్ల నుంచి పాపాల భైరవుల్లా మామ, అల్లుడు (కేసీఆర్, హరీశ్‌రావు) పట్టిపీడిస్తున్నారని వ్యాఖ్యానించారు. వారి నుంచి ఈ ప్రాంతానికి విముక్తి కల్పించడానికే వచ్చానని చెప్పారు. మెదక్ లోక్‌సభ స్థానం నుంచి అప్పట్లో ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీ ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. నెహ్రూ, ఇందిర వల్లే వేలాది పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చాయన్నారు. సిద్దిపేట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసత్వం



వస్తుందని హెచ్చరించారు. వెంకట్రామిరెడ్డి వద్ద డబ్బులు ఎక్కువ ఉన్నాయనే మామ, అల్లుడు ఆయనకు టికెట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. కలెక్టర్‌గా పని చేసిన సమయంలో వెంకట్రామిరెడ్డి వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలను కొల్లగొట్టారని, నిజాం దగ్గర ఖాసీం రిజ్వీ ఎలాగో.. కేసీఆర్‌కు వెంకట్రామిరెడ్డి అలా అని వ్యాఖ్యానించారు. మెదక్ ఎంపీ అభ్యర్థిగా కరీంనగర్‌కు చెందిన వ్యక్తిని నిలబెట్టడం వెనక ఆంతర్యమేంటి? ఇక్కడ భారాసకు అభ్యర్థులు లేరా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో సభ పెడితే ఎవరూ రారేమోనని కొందరు నేతలు అనుమానం వ్యక్తం చేశారని, ఇక్కడి జన సంద్రాన్ని చూస్తుంటే.. నీలం మధుకు లక్ష మెజార్టీ పక్కా అనిపిస్తోందని రేవంత్ అన్నారు. మొదటిసారిగా గడీలను బద్ధలు కొట్టే అవకాశం వచ్చిందనీ, సిద్దిపేట ప్రజల పౌరుషాన్ని చూశాక సంపూర్ణమైన నమ్మకం కలిగిందని వ్యాఖ్యానించారు. పదేళ్లలో ప్రధాని మోదీ తెలంగాణకు 'గాడిద గుడ్డు' ఇచ్చారని రేవంత్ ఎద్దేవా చేశారు. భారాస, భాజపా ఒక్కటేనని వ్యాఖ్యానించారు. ముదిరాజ్ సామాజిక వర్గం వారికి మంత్రిపదవి ఇస్తానని హామీ ఇచ్చారు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తానని పునరుద్ఘాటించారు. 'సిద్దిపేట శనీశ్వరరావును పాతాళానికి తొక్కే బాధ్యత నాది. ఆగస్టు 15న సిద్దిపేటకు స్వాతంత్య్రం రాబోతోంది. హరీశ్‌రావు ఆటలు.. పంద్రాగస్టు వరకే. రైతు రుణమాఫీ చేస్తా.. హరీశ్‌రావు రాజీనామా పత్రం సిద్ధంగా ఉంచుకో. హరీశ్ రాజీనామా చేశాక.. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తా. రూ.2లక్షల రుణమాఫీ చెయ్యగానే సిద్దిపేటలో లక్ష మందితో భారీ సమావేశం పెడతా అని రేవంత్ తెలిపారు. సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసత్వం వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆరునూరైనా మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలవాలని పిలుపు ఇచ్చారు. మొదటిసారిగా కేసీఆర్ గడీలను బద్దలు కొట్టే అవకాశం వచ్చిందని అన్నారు. గత 45 ఏళుగా సిద్దిపేటను మామ, అల్లుడు పాపాల భైరవుల్లా పట్టి పీడిస్తున్నారని అన్నారు. మామా, అల్లుడి నుంచి సిద్దిపేటకు విముక్తి కల్పించడానికి వచ్చామని అన్నారు.

# ఆదాయ పన్నుపై డిగ్రీ విద్యార్థులకు అవగాహన

బెల్లంపల్లి మే 02 ప్రజా జ్యోతి

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం బీకాం విద్యార్థులకు ఆదాయపు పన్నుపై విస్తరణ ఉపన్యాసం నిర్వహించారు. కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు



ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. శ్రీలత తెలిపారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్, కే సాయినాథ్ అండ్ కో సీఏ హాజరై ఆదాయ పు పన్నుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమాజంలోని వివిధ వర్గాలకు సంబంధించి ఆదాయానికి అనుగుణంగా పన్నులు ఏ విధంగా కట్టవలసి ఉంటుందో క్లుప్తంగా సీ ఏ సాయినాథ్ వివరించారు. ఆదాయపు పన్ను చట్టం 1961 పై ఈ సందర్భంగా బీకాం విద్యార్థులు కామర్స్ సంబంధిత అంశాలు, పన్నులు తదితర విషయాలపై సవివరంగా అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయనసమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పైడాకుల రవి, ఓ కిషన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం

మందమర్రి , మే 02(ప్రజాజ్యోతి) :

నేతకాని మహర్ సంఘం నాయకులు సునార్కర్ రాంబాబు గురువారం చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం



ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని సేవ సంఘం నాయకులు దుర్గం నరేష్, దుర్గం పోషం, దుర్గం సిద్ధ రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

మందమర్రి , మే 02(ప్రజాజ్యోతి) :

ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా



సీఐ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు పోలీసు వారి నియమ నిబంధనలు సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుని, పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ రాకేష్ మిశ్రా, మందమర్రి ఎస్సై రాజశేఖర్, కాశీపేట్ ఎస్సై ప్రవీణ్ కుమార్, రామకృష్ణపూర్ ఎస్సై రాజశేఖర్ లతో పాటు 100 మంది కేంద్ర బలగాలు (బిఎస్ఎఫ్) మందమర్రి సర్కిల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఐకె రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో మే 2, (ప్రజా జ్యోతి)

మాజీ మంత్రి అల్లోల ఇంద్రకర ణ్ రెడ్డి గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వ కంగా కలిశారు.



బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన వెంట నే బుధవారం గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకు న్న మాజీ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి హైదరాబాద్ లోని రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా పూల బోకె అందజేసి, శాలువా కప్పి సిఎం రేవంత్ రెడ్డి ని ఘనంగా సన్మా నించారు. అనంతరం రాష్ట్ర రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా ఆది లాబాద్ జిల్లా రాజకీయాల పై చర్చించి త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ ని అత్యధిక మెజారిటీ తో గెలిపిం చేందుకు వీలుగా చర్చలు జరి పారు. ఇందులో ఆదిలాబాద్ లో జరుగుతున్న వర్గ విభేదాల వల్ల కూడా పార్టీ కి జరుగుతు న్న నష్టం పై చర్చించినట్లు తెలి సింది. దీంతో పాటు గా ఈ నెల 5 న జాతీయ నాయకులు రా హుల్ గాంధీ నిర్మల్ కు వస్తున్న సందర్భంగా జరిగే కార్యక్రమా నికి పెద్ద ఎత్తున జనాన్ని తర లించి విజయవంతం చేయా లని సిఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ని కోరినట్లు తెలిసింది. రాహుల్ గాంధీ కార్యక్రమం పై సుధీర్ఘ చర్చ జరిగినట్లు సమాచారం.

# విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి మే 2 ప్రజా జ్యోతి

వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువ ఉన్నందున విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరపరచేయాలని ఎన్ పీ డీ సీ ఎల్ చీఫ్ ఇంజనీర్ మంచిర్యాల జిల్లా నోడల్ అధికారి రాజు చౌహాన్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం బెల్లంపల్లి డివిజన్ లో బెల్లంపల్లి, కన్నెపల్లి , నెన్నెల ఆ నీల్వాయి తదితర సబ్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బెల్లంపల్లి డివిజన్ లో 26 మెగావాట్ల విద్యుత్తు వాడకం గత ఏడాది ఉండగా ఈ ఏడాది 35 మెగావాట్లకు పెరిగిందని తెలిపారు. బెల్లంపల్లి డివిజన్ లో అదనపు విద్యుత్ వినియోగం కొరకు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లోని రెబ్బెన, వంకులం తిర్యాని సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ ను తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా నెన్నెల ,వేమనపల్లి మండలాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు మంచిర్యాల నుంచి ఆవడం, లక్ష్మి పూర్ ,సబ్ స్టేషన్ల కుప్రత్యేక విద్యుత్తుఇంటర్ లింక్ లైన్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు అధికారులు పంపారని ఆయన తెలిపారు. అంతే కాకుండా సిస్టం ఇంప్రూ మెంట్ లో భాగంగా బెల్లంపల్లి పట్టణం లో ఆవడం, లక్ష్మిపూర్ ,ఆకెనపల్లి,చిత్తాపూర్, ఆవడం లలో 600 కే వీ ఏ ఆర్ లోడ్ కేపాసిటర్లు ఏర్పాటు చేయనున్నట్లు సీ జీ ఎం పేర్కొన్నారు. వీటి ద్వారా లోడ్ కంట్రోల్ చేయడం తో పాటు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండదన్నారు. ఆయన వెంట బెల్లంపల్లి డివిజన్ డివిజనల్ ఇంజనీర్ బానోతు రాజన్న, ఏ డీ ఈ లు కె శ్రీనివాస్,రాంచందర్, ఏ ఈ లు బొంకూరు శ్రీనివాస్,రాం మనోహర్ తదితరులు ఉన్నారు



# బీడీ పరిశ్రమలో పని చేస్తున్న అన్ని రకాల కేటగిరీలకు చెందిన కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలి

నిర్మల్ మే 2 ( ప్రజా జ్యోతి )

బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులు బీడీ ప్యాకర్స్ నెలసరి ఉ ద్యోగులకు బట్టి వాళ్ళ, గంప వాళ్ళ, కార్మికులందరికీ ప్రస్తుతం పొందుతున్న వేతనాలపై 50 /శాతం కూలీలు పెంచాలని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల గాజులు పెట్ బీడీ యజమానుల సంఘా అధ్యక్షులు ,జనరల్ సెక్రెటరీ ప్రకాష్, ధర్మేంద్ర గాంధీకి, లకుడిమాండ్ నోటీసు ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వనమాల కృష్ణ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 7 లక్షల మంది బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు, బీడీ కార్మికుల బీడీ ప్యాకర్స్ నెలసరి ఉద్యోగులు బట్టివాలా కనీస వేతనాల ఒప్పందం ఏప్రిల్ 30వ తేదీ నాటికి ముగిసింది కొత్త వేతన ఒప్పందం మే 1 తేదీ,నుండి జరగవలసి ఉంది, ఈ పరిశ్రమ లో పనిచేస్తున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలు పొందుతున్నారని శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని కార్మికుల వేతనాల్లో యాజమాన్యాలు కోతలు విధిస్తున్నారని అడ్డు అదుపు లేకుండా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు,వెయ్యి బీడీ ల కు సరపర చేస్తున్నతునికాకు నాసిరకం ఇచ్చి నాణ్యమైన బీడీలు తీసుకు రావాలని యాజమాన్యం కార్మికులను ఒత్తిడి చేస్తున్నారని ఈ దోపిడీ పద్ధతులు మానుకోవాలని మండిపడ్డారు. దీనితో కనీసం నెలకు 400 రూపాయలు కార్మికులు తమ నిజ వేతనం నుంచి కోల్పోవలసి వస్తుందని ఇలాంటి పరిస్థితి ఏ ఇండస్ట్రీలో లేదని కేవలం బీడీ ఇండస్ట్రీలోఉందని అన్నారు. ఇండస్ లో మాత్రమే ఈ దోపిడి కొనసాగుతుందని వారు తెలిపారు, 1000 బీడీలకు 400 రూపాయల కూలి చెల్లించాలని యాజమాన్యాలను డిమాండ్ చేశారు, దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోయి ఎప్పుడో నిర్ణయించిన వేతనాలు ఏ మాత్రం సరిపోవడం లేదని పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరలు పెరగడంతో ప్రస్తుతం ఇస్తున్నటువంటి వేతనాలు



ఏమాత్రం సరిపోవని యాజమాన్యం స్పందించి వెంటనే చర్చలు జరిపి ప్రస్తుతం పొందుతున్న వేతనాలపై 50% వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే మెరుపు సమ్మె చేపడతామని యాజమాన్యాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరేందర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే రాజన్న నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# దేశం సుభిక్షంగా ఉండాలంటే కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉండా లి

## అంకోలి, తంతోలి లో ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ విస్తృత ప్రచారం

ఆదిలాబాద్ బ్యూరో మే 2 (ప్రజా జ్యోతి)

దేశం సుభిక్షంగా ఉండాలంటే కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉండా లని, నరేంద్ర మోడీ ప్రధాన మం త్రి గా కొనసాగాలని ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బిజెపి ఎం పి అభ్యర్థి గోడం నగేష్ అన్నారు. అదిలాబాద్ గ్రామీణ మండలంలోని అంకో లి, తంతోలి గ్రామాలలో గురు వారం స్థానిక ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ తో కలిసి విస్తృతం గా ఎన్నికల ప్రచార కార్యక్రమా లలో పాల్గొన్నారు. అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగే ష్ గ్రామంలో తిరుగుతూ కమ లం పువ్వు గుర్తుకు ఓటు వే యాలని అభ్యర్థించారు. గ్రామ స్థులతో సమావేశమై



బీజేపీ ప్ర భుత్వం గత పది సంవత్సరా లుగా చేసిన సంక్షేమ కార్యక్ర మాలను, అభివృద్ధి కార్యక్రమా లను వివరించి, దేశంలో మరో సారి బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేసారు. దేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉండాలంటే మరోసారి నరేంద్ర మోదీ ప్రధాని కావల్సిన అవస రం ఉందని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మీ ప్రతినిధి గా పార్లమెంట్ కు పంపించేల ఆశీర్వదించాలని కోరారు. అది లాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ నన్ను ఏ విధంగా ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలి పించారో, అంతకు మిం చి ఓట్లతో గోడం నగేష్ ని ఆశీ ర్వదించి ఎంపీగా గెలిపించాల ని, గోడం నగేష్ ఎంపీగా గెలిచి న వెంటనే ఇద్దరం కలిసి ప్రత్యేక ప్రణాలికలతో సమూల అభివృ ద్ధి కార్యక్రమాలను చేపడతా మని హామి ఇచ్చారు. అంతకు ముందు తంతోలి గ్రామంలో అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్య ర్థి గోడం నగేష్, అదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల శంకర్ ఆధ్వ ర్యంలో తంతోలి గ్రామ సర్పంచ్ మడావి లక్ష్మీ బాయితో పాటు 25 మంది గ్రామస్థులు పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్టీ జిల్లా బాధ్యులు, మండల బా ధ్యులు సంతోష్ దయాకర్ వెంక న్న స్వామి, చిలుకూరు జ్యోతి రెడ్డి, విజయ్, మయోర్ చంద్ర, సీనియర్ నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు కొరకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలి

## ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనా ర్ధన్ రాథోడ్

## మూడు మండలాల బూత్ స్థా యి, పార్టీ నాయకులు, కార్యక ర్తల ఆత్మీయ సమ్మేళనం

ఆదిలాబాద్ బ్యూరో మే 2 (ప్రజా జ్యోతి)

నేను ఎక్కడ ఉన్నా మీ అందరి వాడినే, ఓట్ల కోసం రాజకీయం చేసే



వ్యక్తిని కాదని, ప్రజా సమ స్యలపై పోరాడే వాడినని బీ ఆ ర్ ఎస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు.

ఆదిలాబాద్ జిల్లా ఊట్నూర్ మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హల్ లో గురువారం ఖా నాపూర్ నియోజకవర్గ ఇంచా ర్జ్ జాన్సన్ నాయక్ అద్వర్యం లో ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొం డ, మండలాల పార్టీ బూత్ స్థా యి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్రం ను దేశంలో ఆదర్శ వంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్ది న ఘనత కేసీఆర్ కే దక్కుతుం దని, బీఆర్ఎస్ గెలుపులో నా యకులు,కార్యకర్తలు, బూత్ కమిటీలు కీలక పాత్ర పోషించా లన్నారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు, మాజీ మంత్రి జోగు రామ న్న, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి బుఖ్యా జాన్సన్ నాయ క్, బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్య ర్థి ఆత్రం సక్కు, మహిళ నాయ కులు మర్సుకోల సరస్వతి, సిని యర్ నాయకులు యునుస్ అగ్బాని, పెందూర్ లక్ష్మణ్, జడ్పీటిసి సభ్యురాలు చారుల త, ఎంపీపీ పంద్రం జైవంత్ రావ్, ఇంద్రవెల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ శ్రీ రాం నాయక్, కో ఆప్షన్ సభ్యులు అంజత్, ముడు మండలాల బిఆర్ఎస్ పార్టీ సినియర్ నా యకులు, ఎంపీటీసీ సభ్యులు, మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు, ఉప సర్పం చ్ లు, నాయకులు కార్యకర్త లు, బీఆర్ఎస్ పార్టీ అభిమా నులు పాల్గొ న్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## పేదింటి ఆడబిడ్డ కు ఒక్క అవ కాశం ఇవ్వండి

## ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మబొ జ్జు పటేల్

ఆదిలాబాద్ బ్యూరో మే 2 (ప్రజా జ్యోతి)

ఏజెన్సీ ప్రాంతాల్లోని గ్రామాల అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం సిర్పూర్(యు) మండలంలోని రాఘపూర్ గ్రా మపంచాయతీ పరిధిలోని పిట్టగూడా గ్రామంలో, జైనూర్ మండలం



లోని పారా గ్రామం లో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగు ణతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే అటవీ హక్కు చట్టాన్ని తెచ్చామని పేర్కొన్నా రు. ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే అది కాంగ్రె స్ తోనే సాధ్యమవుతుందన్నా రు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు పదేండ్లు అధికారంలో ఉండి ఈ ప్రాంత ప్రజల కోసం ఏం చేశారో చెప్పాలన్నారు. బిజెపి పార్టీ రాజ్యాంగానికి తూట్లు పొడిచి అన్ని హక్కులను కాల రాస్తుం దన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నా రు. రాజ్యాంగం కాపాడ బడా లంటే రాబోయే ఎన్నికల్లో హ స్తం గుర్తుకు ఓటేసి ఆత్రం సుగు ణను భారీ మెజారిటీతో గెలి పించాలన్నారు. పేదింటి ఆడ బిడ్డ ఈ ప్రాంత సమస్యల పై ప్రశ్నించే గొంతుక ఆత్రం సుగుణ కు రాబోయే పార్లమెంట్ ఎన్నిక ల్లో చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, ఈ ప్రాంత సమస్యలపై గళమెత్తే ఆత్రం సుగుణకు ఒక్క అవ్వకా శం ఇచ్చి చట్టసభలో పంపించా లన్నారు. గోడం నగేష్, ఆత్రం సక్కు ఇన్నేళ్లుగా అధికారంలో ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి ఎం చేశారో చెప్పాలని ప్రశ్నిం చారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీ లు రెండు ఒకటేనని అన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. బీజేపీ దేవు ళ్ళ పేరు మీద రాజకీయం చే స్తుందని అన్నారు. సంస్కృతి సంప్రదాయాలు తాత ముత్తాత ల కాలం నుండి ఆచరిస్తూ వస్తు న్నామని అన్నారు. కుల మతా ల మధ్య చిచ్చు పెట్టె బీజేపీ పార్టీని భూస్థాపితం చేయాల్సి న అవసరం ఈ దేశ ప్రజలపై ఉ ందన్నారు. త్యాగాల కుటుం బం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్నా రు. రాబోయే పార్లమెంట్ ఎన్ని కల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి ఆత్రం సుగుణను భారీ మెజారి టీతో గెలిపించాలన్నారు. అనం తరం పలువురు నాయకులు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

# పరిపాలన సౌలభ్యం లో కాంగ్రె స్, బిజెపి విఫలం

## మున్సిపల్ చైర్మన్ జోగు ప్రే మేందర్

ఆదిలాబాద్ బ్యూరో మే 2 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజు లు పూర్తి చేసుకున్నా కనీసం జిల్లాలో వంద మందికి కూడా సంక్షేమ పథకాలు అందించలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో కాం గ్రెస్ ప్రభుత్వం ఉందని మున్సి పల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మండిపడ్డారు. ఆదిలాబాద్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఓటర్లను కలిసేందుకు మార్నింగ్ వాక్ చేపట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అందులో భాగంగానే గురువారం ఆత్రం స క్కును కారు గుర్తుతో గెలి పిం చాలని కోరుతూ వార్డ్ నెంబర్ 19 గాంధీనగర్ కాలనీలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలి సి ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్ల ను కలుస్తూ ఎంపీ అభ్యర్థి ఆ త్రం సక్కులు బలపరచాలని కోరారు. అనంతరం చైర్మన్ జోగు ప్రేమందర్ మాట్లాడుతూ ఎండలతో సత మత మవుతు న్న జనానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్ర భుత్వం ఊరట ఇవ్వకుండా క రెంటు సమస్యను ఎదుర్కోవ డంలో విఫలమైందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పథ కాలు గడపగడపకు చేరిన సం దర్భాలు నేడు కాంగ్రెస్ బిజెపి పాలనలో పథకాలు అందడం లేదని ప్రజల నుండి తీర్చ విమ ర్శలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, ఆ శ్రాఫ్, సాజిదుద్దీన్ , కోవరవి, సంజయ్,భరత్, రామ్ కుమా ర్, పండ్ల శీను, అశోక్ స్వామి, దమ్మ పాల్,సలీమ్ మిషు, ప ర్వీన్ దితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వరంగ సంస్థలను అమ్మే స్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించండి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్ర జాపంథా) జిల్లా నాయకులు జగన్ సింగ్

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్ర జాపంథా) ఆధ్వర్యంలో ఘనం గా 138వ మే డే దినోత్సవం

ఆదిలాబాద్ బ్యూరో మే 2 (ప్రజా జ్యోతి)

దేశంలో కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థ లను కార్పొరేట్ పెట్టుబడి దా రులకు అమ్మి వేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వచ్చే పార్ల మెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి గద్దె దించాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) అదిలాబాద్ జిల్లా నాయకులు జగన్ సింగ్ పిలుపునిచ్చారు.

గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోరాంజీ గుండ్ భవన్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)కార్యాలయంలో138వ మే డే




దినోత్సవాన్ని పుర స్కరించుకొని ఎర్రజెండాలు ఎ గురవేసి చికాగో అమరవీరు లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగన్ సింగ్ మాట్లాడుతూలి దేశంలో కార్మిక వర్గం దశాబ్దా లుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక రక్షణ చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి, కార్మిక హక్కులను కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది గంట ల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకుదోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమాన్ని విస్మరించి, పెట్టుబడిదారి వర్గాలకు భజన చేస్తున్న మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. సంఘటిత, అసంఘ టిత రంగ కార్మికులకు ఉద్యోగ, ఉపాధి, పని భద్రత కల్పించాల ని, కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేసి, స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశా రు. దేశంలో కార్మిక, కర్షక ,ప్రజా వ్యతిరేక విధానాలు అను సరి స్తున్న మోడీ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి, గద్దె దించాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ యు రాష్ట్ర నాయకులు అజ్మీర వినో ద్ కుమార్, ఐఎఫ్ టియు జిల్లా సహా కార్యదర్శి నితిన్,పివైఎల్ జిల్లా కన్వీనర్ వాగ్మారే ప్రజ్ఞశీల్, ఏఐపికెఎంఎస్ జిల్లా నాయకు లు కోడుప సురేష్, పిఓడబ్లు జిల్లా కార్యదర్శి మడవి రేణుక, నాయకులు బుచ్చిరాం, చరణ్ , సచిన్ ,వనిత తదితరులు పా ల్గొ న్నారు.

## కారు గుర్తుకు ఓటు వేయండి

### జెడ్పీటీసి రాజశేఖర్ రెడ్డి

దేవరకద్ర, మే 2 (ప్రజా జ్యోతి)
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి మహబూబ్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని



గెలిపించాలని అడ్డాకుల జడ్పీటిసి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని వర్నె, ముత్యాలం పల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో జరిగిన అభివృద్ధి, 9 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో జరిగిన అభివృద్ధిని అంచనా వేసుకొని ఓటు వేయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హయాంలో కందూరు పెద్దవాగులో ఎండాకాలంలో సైతం కే. ఎల్. ఐ నీటిని ప్రవహింపజేసి వాగు పరిసల గ్రామాలలోని చెరువులను నింపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, కరువు ఏర్పడడం, చెరువులు, వాగులు ఎండిపోవడం, గ్రామాలలో మంచినీటి కొరత ఏర్పడడం, రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత ఎన్నికలలో అభివృద్ధి చేసిన నాయకునికి ఓటు వేయకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి తప్పు చేశారని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అలాంటి తప్పు చేయకుండా జాగ్రత్త వహించాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు గుండ్రాతి రంగన్న గౌడ్, అడ్డాకుల మాజీ ఎంపిటిసి, మదనాపురం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు, నాయకులు దేవేందర్ రెడ్డి, బాలరాజు, బారు యాదవ్, వెంకటేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

దేవరకద్ర, మే 2 (ప్రజా జ్యోతి)
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్లా వంశీ చందు రెడ్డిని గెలిపించాలని డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, తిమ్మాయిపల్లి తండా గ్రామ కో ఆర్డినేటర్ ఖాజా మైనుద్దీన్ లు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం



ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పనికి ఆహార పథకం కింద ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు, ఇవ్వడంతోపాటు పని దినాలను 150 రోజులకు పెంచుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, మండల అధ్యక్షులు శ్రీహరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అజహర్, నాయకులు భీమన్న యాదవ్, వేగనాథ్, హనుమంతు నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ సమయం గంట పెంపు

మహబూబ్ నగర్ మే 2 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సమయాన్ని గంట పాటు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉ




త్తర్వులు జారీ చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. లోక సభ ఎన్నికల పోలింగ్ ను ఈ నెల 13 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సిందిగా గతంలో ఎన్నికల సంఘం ఆదేశించిందని, అయితే ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయాన్ని మరో గంట పొడగించాల్సిందిగా రాజకీయ పార్టీలు కోరిన నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి విజ్ఞప్తి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అందువల్ల లోక్ సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ముఖ్యం గా జిల్లా ఓటర్లు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి మే 13 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే పోలింగ్ లో ఓటర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఆయన కోరారు.

## అడ్డాకుల మండలంలో జోరందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం

- అరకొరగా బిజెపి..
- కనిపించని బిఆర్ఎస్..
- ఓటమి భయమా.. క్యాడర్ సహకరించడం లేదా..
- అయోమయంలో బీజేపీ, బిఆర్ఎస్ కార్యకర్తలు

దేవరకద్ర, మే 2 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థుల పేర్లు ఖరారు కాకముందే మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చల్లా వంశీ చంద రెడ్డిని మహబూబ్ నగర్ లో.నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రకటించారు. అప్పటినుండి దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చందు రెడ్డితో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు నియోజకవర్గం ఎనిమిది మండలాలలోని ప్రతి గ్రామంలో ఉదయం సాయంత్రం రెండు పూటల నాయకులు, కార్యకర్తలు, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ అందరికంటే ముందు వారుసలో ఉన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డి. కే అరుణమ్మ గ్రామాలలోని కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా కొంతమందికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, మహబూబ్ నగర్ జిల్లాలోని కరుడుగట్టిన బిజెపి బీ.సీ నాయకులను పక్కన పెట్టిందననే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో బీజేపీ బి.సి నాయకులు, కార్యకర్తలు, యువకులు అసంతృప్తిలో ఉన్నారనీ. కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. కుటుంబంలోని కలహాల మాదిరే ప్రతి పార్టీలో కలహాలు ఉండడం సహజమే, కానీ ఎన్నికల ముందర వాటిని పక్కనపెట్టి ప్రతి కార్యకర్త, నాయకుని కలుపుకుని పోయే మనస్తత్వం ఉంటేనే అభ్యర్థి

**అడ్డాకుల మండలంలో గత 20 రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. గ్రామాలలో బిజెపి కార్యకర్తలు అరకొరగా ప్రచారం నిర్వహించగా..... బిఆర్ఎస్ కార్యకర్తల ప్రచారం అస్సలు కనిపించడం లేదు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటమి భయమా.. లేక.. .క్యాడర్ సహకరించడం లేదా.. అనే మీమాంసలో ఇరు పార్టీల కార్యకర్తలకు ఏమి చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది.**

గెలవడం సాధ్యమని పలువురు సీనియర్ నాయకులు అంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాసరెడ్డి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ఏనాడు తెలంగాణ రాష్ట్ర హక్కులు, కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి రావలసిన నిధులు, విభజన చట్టంలోని అంశాల గురించి ఏనాడు పార్లమెంటులో ప్రస్తావించలేదని, గెలుపొందినప్పటి నుండి నేటి వరకు అడ్డాకుల మండలంలో ఎంపీ నిధుల నుంచి ఎలాంటి పనులు చేపట్టలేదని, అందుబాటులో లేని నాయకుని గురించి మాకెందుకులే..... అని



బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి ఆరు గ్యారెంటీలతో ప్రతి గ్రామంలో తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ, తమ పార్టీ కార్యకలాపాలను, పార్టీ ప్రాధాన్యతను ప్రజలలో పెంచుకుంటున్నారు. పదిరోజుల క్రితం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు ముఖ్య నాయకులతో అడ్డాకుల మండల కేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. అప్పటికే దేవరకద్ర నియోజకవర్గంలోని కొంతమంది బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో పార్టీ బలహీనంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు. అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాలలో జెడ్పీటిసి రాజశేఖర్ రెడ్డి తన సొంత డబ్బులతో వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య, పెన్షన్లతో పాటు ఎవరైనా పార్టీ కార్యకర్త కుటుంబంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి నేనున్నానంటూ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేస్తూ ప్రజల మన్ననలను పొందారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే, జడ్పీటిసి రాజశేఖర్ రెడ్డి ఆప్త మిత్రుడు ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఓటమి పాలు కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం లేదని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇన్ని రోజులు మౌనంగా ఉన్న అడ్డాకుల జడ్పీటిసి రాజశేఖర్ రెడ్డి మంగళవారం నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి......మరి..


## అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి,ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నారాయణపేట జిల్లా కలెక్టర్,ఎస్పీ
- వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పులను పంపిణీ చేయాలి
- పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలి
- డబ్బు,మధ్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు
- సివిజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి
- లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే02:
లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని,పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు.గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా, నారాయణపేట జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పి యోగేష్ గౌతమ్ కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు




నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హొమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హొమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు.లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం,ఇతర వసతులు కల్పించాలని అన్నారు.సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలన్నారు.సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు




పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు.పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని ఆదేశించారు.
లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ .. జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని చెప్పారు.
సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని,అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు.శాంతియుత వాతావరణం ఈ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఎస్పీ వివరించారు.

## మైనారిటీ ల సంక్షేమానికి కెసిఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు: మన్నే శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 2 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మైనారిటీ ల సంక్షేమానికి కెసిఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని బీ ఆర్ ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మైనారిటీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వ హయాంలో ఇమాం మౌసమ్ లకు డబల్ బెడ్ రూమ్స్ ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పండుగలకు పేద ప్రజలకు ఇచ్చే కానుకలు నిలిచిపోయాన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం గురించి బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే ఆలోచన చేసిందని అన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో హాజ్ హౌస్ నిర్మాణం కోసం రూ. కోటి నిధులు తీసుకువచ్చానని అత్యాధునిక వసతులతో గురుకుల పాఠశాల భవనాల నిర్మాణాల కోసం రూ.125 కోట్లు తీసుకువచ్చానన్నారుగత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ.. కాంగ్రెస్ కలిసి పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థులని ఓడించారన్నారు. ఇమాం మౌసంలకి గౌరవ వేతనాలు లేక వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయన్నారు. పది ఏండ్లలో మహబూబ్ నగర్ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసామన్నారు. నామినేటెడ్ పదవుల్లో కూడా ముస్లింలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక అభ్యర్థి అయిన మన్నే శ్రీనివాస్ రెడ్డి ని పార్లమెంట్ కి పంపిస్తే ఇక్కడి సమస్యల గురించి ఈ ప్రాంత అభివృద్ధి గురించి పని చేస్తారని అన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సీనియర్ నాయకులు రెహమాన్, మోసిన్, అహ్మద్, ఇమ్రాన్ , మోసిన్ ఖాన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా :ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్ మే 2 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మీకు ఉన్న ఒక్కోక్క సమస్య పరిష్కారాన్ని వీలైనంత త్వరగా తీరుస్తా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురు వారం మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని చిన్న దర్పల్లి లో జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, ఎపి మిథున్ రెడ్డి తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. అంతకు ముందు గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన చేసింది అని, అందులో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ , ఉచిత విద్యుత్, ఐదువందల కే సిలిండర్ ను పేదలకు అందిస్తుంది అని, ఎన్నికల కోడ్ వల్లనే కొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని రైతు రుణమాఫీ, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు, వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, ఎపీ మిథున్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, నవనీత, యాదయ్య యాదవ్, కుమార్ గౌడ్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## జింక పిల్లను ఫారెస్ట్ అధికారులకు అప్పగింత

### -పిల్లలమర్రి జూ పార్క్ లో జింక పిల్లను వదిలిన అధికారులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 02 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని గొల్లపల్లి శివారులో గురువారం ఉదయం 11 గంటల సమయంలో పంట పొలాలలో ఒక చిన్న జింక పిల్లపై కుక్కలు దాడి చేస్తున్న సమయంలో అటుగా తన పొలానికి వెళ్తున్న రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి, ప్రస్తుత రైతు దండు బసన్న అనే వ్యక్తి అది చూసి అక్కడికి పుట్టావుటిన వెళ్లి కుక్కలను చెదరగొట్టి జింక పిల్లను కాపాడేదంటే తెలిపారు.



కుక్కల దాడిలో స్వల్పంగా గాయపడిన జింకపిల్లను తన ఇంటికి తీసుకువచ్చి భద్రత కల్పించారు.
అనంతరం సంబంధిత ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి కుక్కల దాడి నుండి కాపాడిన జింక పిల్లను రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి, ప్రస్తుత రైతు దండు బసన్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నీలేష్ కు అప్పగించారు. జింక పిల్లను తనకు తెలిసిన ఫారెస్ట్ తెలివితో జింక పిల్లను కాపాడినందుకు అభినందనీయమని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నీలేష్ అన్నారు. రిసీవ్ చేసుకున్న జింక పిల్లను పాలమూరు పిల్లలమర్రి జూ పార్కులో వదిలినట్లు నీలేష్ తెలిపారు.



## విద్యుత్ భద్రత వారోత్సవాలు

**జనగామ,మే 02 (ప్రజాజ్యోతి):** విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటవ తేదీ నుండి ఏడో తేదీ వరకు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తామని డి ఈ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రఘునాథ్ పల్లి లో భద్రత వారోత్సవ సభ నిర్వహించారు. ఇందులో విద్యుత్ సిబ్బంది, రైతులు, విద్యుత్ వినియోగదారులు , అధికారులు పాల్గొన్నారు. ఈ సభలో వాల్ పోస్టర్లు , పాంప్లెంట్లు విడుదల చేశారు. వినియోదారులకు, సిబ్బందికి విద్యుత్ ప్రమాదాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంట్ ఆఫీసర్ జయరాజు, మనోహర్ ఏడి విద్యుత్ సిబ్బంది రైతులు వినియోగదారులు పాల్గొన్నారు. తదుపరి జరగబోయే కార్యక్రమలు 02.05.24 తేదీన జనగామ మండలంలో,03.05.24 తేదీన దేవరుప్పుల మండలం, 04.05.24 తేదీన బచ్చన్నపేట మండలం, 06.05.24 తేదీన లింగాల ఘన్పూర్ మండలం,07.05.24 తేదీన తరిగొప్పుల, నర్మెట్ట మండలంలో నిర్వహించబడును అని తెలియజేశారు.

## పలు కుటుంబాలకు పరామర్శ



**చిట్యాల( ప్రజా జ్యోతి )మే 2,** మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన తోట చంద్రమౌళి, బండి చిన్న తిరుపతయ్య దశదిన కార్యక్రమంలో జడ్పిటిసి గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ కుమ్మం క్రాంతి కుమార్ రెడ్డి లు పాల్గొని నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏరుగొండ రాజమౌళి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు.వారి వెంట పుట్టపాక మహేందర్ ఆనంద్ రెడ్డి రాయకొమురు రాజు రవీందర్ వున్నారు.

## హజ్ యాత్రికులకు శిక్షణ



**మరిపెడ, మే02(ప్రజా జ్యోతి):** హజ్ యాత్రకు వెళ్ళే వారికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని అరేబియా బాలుర మదర్స లో మౌలానా బది ఉజ్జమ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మదర్సా మౌలానా బది ఉజ్జమ వరంగల్ జిల్లా, ఖమ్మం జిల్లా నుండి హజ్ యాత్ర వెళ్ళే వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మక్కా మునర్వ లో పాటించే నియమాలు తెలిపారు. హజ్ యాత్ర వెళ్ళే సమయంలో కావాల్సిన సదుపాయాల గురించి, హజ్ యాత్రకు వెళ్ళే సమయంలో చదవాల్సిన దువాలు వాటి గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల మదర్సా మౌలానా ముఫ్తీ మజ్రుద్దిన్ కష్మీ కూడా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. దాదాపు 50మంది హాజీలు ఈ సదస్సుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా జమ మసిద్ సదర్ షైక్ రజ్జబ్ అలి, నయాబ్ సదర్ షేఖ్ జానీ మియా, మసిద్ కమిటీ సభ్యులు షేఖ్.జానీ మియా, యూత్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ సబ్దర్, ప్రధాన కార్యదర్శి సయ్యద్.షానవాజ్, ఉపాధ్యక్షులు సయ్యద్. అవెజ్, కోశాధికారి షేఖ్.పాషా, కమిటీ సభ్యులు మొహమ్మద్.జావేద్ ఖాన్, మొహమ్మద్ ఘని, మొహమ్మద్ ఇర్ఫాన్, మొహమ్మద్ గౌస్, షేఖ్. వాలి, షేఖ్ రహీమ్, మొహమ్మద్ యాదుల్ ఖురేషి, సయ్యద్. అఫిద్, మౌలానా సయ్యద్, అబ్దుల్ కరీం, మౌలానా మొహమ్మద్ అఫ్జల్, అఫిజ్ సయ్యద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఏటూరు నాగారం ప్రభుత్వ కళాశాల విద్యార్థి ప్రతిభ

**- కలెక్టర్ చేతులమీదుగా సన్మానం**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలం బుట్టాయి గూడెం గ్రామానికి చెందిన కావిరి సమ్మయ్య - పద్మల కుమారుడు కావిరి రజినీ కాంత్ ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించాడు.రజినీకాంత్ ను గురువారం ములుగు జిల్లా కలెక్టర్ అభినందించి సన్మానించారు.ఏటూరు నాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రజినీకాంత్ చదువుకొని,గత నెలలో విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి సంవత్సరంలో 409/500 మార్కులు,రెండవ సంవత్సరంలో 343/500 మార్కులు సాధించి ఏటూరు నాగారం కళాశాల నుండి హెచ్ఇసి విభాగంలో ములుగు జిల్లా టాపర్ గా నిలిచారు.ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ తను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకొని చదువుతున్నట్లు,ఇంకా తాను భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాన్ని తప్పకుండా చేరుతానని ధీమా వ్యక్తం చేశారు.



# వెలిశాల రాజేందర్ గెలుపు ఖాయం..

**- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్..**



**ఎల్కతుర్తి, మే 2 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు గెలుపు ఖాయమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సుక్కినే సంతాజి ఇంట్లో కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోనే ఎల్కతుర్తి మండలం అత్యధిక మెజార్టీ ఇవ్వాలని సూచించారు. 39 బూతులలో ప్రతి కార్యకర్త కష్టపడి మెజార్టీ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, డాక్టర్ రమేష్, ముప్పు మహేందర్, గోలి రాజేశ్వరరావు, తంగళ్ళపల్లి రమేష్, కడారి రాజేందర్ తదితరులు ఉన్నారు.

# బలరాంనాయక్ గెలుపు ఖాయం : ఆలోజీ నాయక్



**కేసముద్రం, మే 02(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు ఖాయమని అంతర్జాతీయ క్రీడాకారుడు ఆలోజీ అన్నారు. బలరాం నాయక్ భారీ మెజారిటీతో రాష్ట్రంలో మొదటి స్థానంలో గెలిపించుకొని రేవంత్ రెడ్డి మాటనినిలబెట్టుకుంటామని అంతర్జాతీయ క్రీడాకారుడు కాకతీయ యూనివర్సిటీ జేఏసీ లీడర్ ఆలోజీ నాయక్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ను మహబూబాబాద్ పార్లమెంట్ లో తెలంగాణలో మొదటి స్థానంలో ఉంటారని రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి మాటను నిలబెట్టుకొని రాష్ట్రంలోనే మెజారిటీ తో మహబూబాబాద్ పార్లమెంట్ నుంచి బలరాం నాయక్ కీ తెలంగాణలోనే మొదటి స్థానంలో ఇస్తామని మరియు భారత దేశంలోనే భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు మహబూబాబాద్ పార్లమెంట్లో తాను చేసిన అభివృద్ధి ప్రతి పల్లెకు లంబాడి తండాలకు ఆదివాసి గూడాలకు ప్రతి గ్రామానికి రోడ్లు వేయించారు నకిరేకల్ భూపాల్ పల్లి హైవే రోడ్డు నిర్మించడం అదే విధంగా గోదావరి వంతె నిర్మించడం మరియు ఏకలవ్య పాఠశాలలు మోడల్ పాఠశాలలో ఎన్నో ఉద్యోగ మేళాలు ఇందిరమ్మ ఇల్లు రైలు ఆపారు ఇలా చెప్పుకుంటూ పోతే మహబూబాబాద్ పార్లమెంట్లో 10 సంవత్సరాల క్రితం బలరాం నాయక్ చేసిన అభివృద్ధి మాత్రమే ఉంది దేశంలో ఎక్కడా జరగని విధంగా అభివృద్ధి చేశారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన బలరాం నాయక్ ను గెలిపించుకుంటామని మరియు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమతిగా ఇచ్చి ఇండియా కూటమి అధికారంలో రాగానే బలరాం నాయక్ ని కేంద్ర మంత్రిగా కూడా మరోసారి చూడవచ్చని ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క అసెంబ్లీ నుంచి 70 వేల మెజారిటీ గెలిపించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ జేఏసీ లీడర్, అంతర్జాతీయ క్రీడాకారుడు ఆలోజి నాయక్ పిలుపునిచ్చారు.

# ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



**మహాముత్తారం,మే 2. ప్రజాజ్యోతి:** ఐటీ పరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని మీనాజీపేట గ్రామంలో మండల అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామ ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ ఐ సి సి అగ్రనేత సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలకు పెంపు ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ గంట దేవేందర్ రెడ్డి సీనియర్ లింగమళ్ళ దుర్గయ్య యూత్ అధ్యక్షుడు వంశీ రాజ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రచార కమిటీ కార్య దర్శి రాజు పుట్టపాక రాజయ్య మోత్కూరి రవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అధ్యాపకునికి, విద్యార్థులకు సన్మానం ,అవార్డుల ప్రదానం



ప్రిన్సిపాల్: గూళ్ల వెంకటయ్య

**మంగపేట,మే01(ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా ర్యాంకులను సొంతం చేసుకున్న ఎక్కటి సరోజని శేషారెడ్డీ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకునికి, విద్యార్థులకు అరుదైన గౌరవం దక్కినట్లు కళాశాల ప్రధానాచార్యులు శ్రీ గూళ్ల వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభకు పట్టం కడుతూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం కి సన్మానం చేసినట్లు ప్రిన్సిపాల్ వెల్లడించాడు. మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, భౌతికశాస్త్ర అధ్యాపకుడు . సంతోష కుమార్ గత మూడు సంవత్సరాలుగా తన సబ్జెక్టు లో వంద శాతం ఫలితాలు సాధించినందుకుగాను ఉత్తమ అధ్యాపకునిగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థి షేక్ సనా ఎంపీసీలో 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించి జిల్లా ప్రథమ ర్యాంకును పొందగా. ఇదే కళాశాలకు చెందిన సీఈసీ విద్యార్థి కల్లెబోయిన మనోజ్ కుమార్ 1000 మార్కులకు గాను 755 మార్కులతో సీఈసీ జిల్లా టాపర్ గా నిలిచారని., ఉత్తమ ఫలితాలు సాధించి అధ్యాపకులకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్న అధ్యాపకుడు .సంతోష్ కుమార్, విద్యార్థులు షేక్ సనా, .మనోజ్ కుమార్ ల ప్రతిభను గుర్తిస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసా పత్రము,శాలువా, మెమొంటోలతో ని సత్కరించినట్లు వెంకటయ్య తెలిపారు. తమ కళాశాల అధ్యాపకునికి, విద్యార్థులకు అరుదైన గౌరవం దక్కడం పట్ల ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య, కళాశాల అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, అనిల్ కుమార్, రవీంద్ర నాయక్, శ్రీనివాస్, లక్ష్మణ, చిరంజీవి,రాజు, వైష్ణవి, వందన, లక్ష్మీ లు హర్షం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి సప్లమెంటరీ పరీక్ష ఫీజు ఆఖరి తేదీ మే 15

**రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్,**



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, మే 2:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పదవ సప్లమెంటరీ పరీక్ష ఫీజు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 16వ తేదీలోగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చెల్లించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 50 రూపాయల అపరాధ రుసుముతో జూన్ 1వ తేదీలోగా చెల్లించవచ్చని వారు తెలియజేశారు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ మూడవ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించబడతాయని వారు తెలియజేశారు కావున ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు వారి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలు హాజరు కావాల్సిందిగా వారు తెలియజేశారు. విద్యార్థులు రీ వెరిఫికేషన్ చేయదలుచుకున్నచో ఒక వెయ్యి రూపాయలు చలానా కట్టి సంబంధిత మెమో హాల్ టికెట్ జతచేసి పాఠశాల, ప్రధానోపాధ్యాయులు సంతకంతో కూడిన అప్లికేషన్ ఫామ్ ను మరియు A4 సైజు ఎన్వలప్ కవరు దానిపై విద్యార్థి అడ్రస్సు మరియు ఇంకొక కవర్ పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధించిన అడ్రస్సును రాసి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈనెల 15వ తేదీ లోపు ఇవ్వవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి గారు తెలియజేశారు.రీ కౌంటింగ్ కొరకు 500 రూపాయల చలానా తీసి మేడం గుడ్ ఆఫ్టర్ నూన్ సంబంధిత ప్రొఫార్మా నింపి వారి పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంతకంతో డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ చాపల్ రోడ్డు గన్ ఫౌండ్రి నాంపల్లి హైదరాబాదులో 15వ తేదీలోగా సమర్పించవలసిందిగా వారు తెలిపారు పూర్తి వివరాల కొరకు www. bse.telangana.gov.in సందర్శించాల్సిందిగా వారు తెలిపారు.

# ఇంటింటికి బిజెపి అభివృద్ధి కరపత్రాలు పంపిణీ



**సంగెం, మే 2,(ప్రజా జ్యోతి):** మండలంలోని నార్లవాయి, ముమ్మిడివరం గ్రామాలలో బిజెపి ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం ఇంటింటికి బిజెపి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీగా ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించలని ఎమ్మార్పీఎస్ నాయకులు చతల్ల రమేష్ బృందం, బిజెపి బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటికి బిజెపి కరపత్రాలు డోర్ స్టిక్కర్స్ పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కమలం గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అరువూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాలలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్స్, సిసి రోడ్లు, డంపింగ్ యార్డు, స్మశాన వాటికలు, ఉపాధి హామీ పథకం , కరోనా వ్యాక్సిన్, ముద్ర లోన్ అనేకమైన సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. మూడోసారి ముచ్చటగా ప్రధాని మోడీనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు లక్క శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజమౌళి, యువ మోర్చా మండల అధ్యక్షులు అవనిగంటి సతీష్, సీనియర్ నాయకులు పరికి స్వామి, మచ్చిక సుదర్శన్, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం



* మహబూబాబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో బలరాం నాయక్ ను గెలిపించాలి
* ఒకటే లెక్క తెలంగాణ పార్లమెంట్ లో 14 పక్కా
* ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి

**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు వెంకటాపూర్ మండల కేంద్రంలో ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఎన్ఎస్ యుఐ ములుగు జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి మాట్లాడుతూ..గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమిలేదు.తెలంగాణకు గాడిద గుడ్డు తప్ప అభివృద్ధి ఎక్కడ చేయలేదు, తెలంగాణలో ప్రతి అభివృద్ధికి అడ్డుపడ్డారు.పది సంవత్సరాల నుండి ఏ ఒక్క రోజు కూడా తెలంగాణ అభివృద్ధికి తోడ్పడలేదు. అలాంటి బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటూ దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని పిలుపునిచ్చారు.ఒకటే లెక్క తెలంగాణ పార్లమెంట్ లో 14 పక్కాగా గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ కమిటి అధ్యక్షుడు చెన్నోజు శ్రీనివాస్,ఎంపీటీసీ జంగిలి రవి శ్రీలత,ఎన్ఎస్ యుఐ నాయకులు భూస గణేష్,గుర్రపు ప్రవీణ్, అన్నెవేయిన రాజు,గొల్లెన వెంకటేష్,జంగిలి రాజు కుమర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జాతికి సర్వాయి పాపన్న జీవితమే ఆదర్శం



* అతని మార్గంలోనే రాజ్యాధికారం దిశగా పయనిద్దాం
* గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్
* నా కులమే నా బలగం.గౌడ కులస్థులందరు ఒకే తాటి పై ఉండి భవిష్యత్తులో మన సత్తా చాటుదాం..సమ్మిగౌడ్

**కేసముద్రం, మే 02(ప్రజా జ్యోతి):** గౌడ జాతి కి సర్దార్ సర్వాయి పాపన్న జీవితమే ఆదర్శం.,అతని మార్గంలోనే రాజ్యాధికారం దిశగా పయనిద్దామని గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు.కేసముద్రం మండల కేంద్రంలోని కాట్రపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కంఠమహేశ్వర విగ్రహం ప్రతిష్టాపన ,కల్యాణ మహోత్సవం కు హాజరైన గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మన కులమే మన బలగం ,మనందరం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని సూచించారు. విగ్రహ ప్రతిష్టాపను కి తన బాధ్యతగా 20116 రూ.విరాళంగా ఇచ్చారు.గౌడ కులస్థులలో ఏ ఆపద వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు.కేజీకేఎస్ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ మాట్లాడుతూ గత 20సంవత్సరం లుగా మా కాట్రపల్లి సొసైటీ కి అండ దండగ ఉంటూ ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ భరోసాగా ఉండే సమ్మన్న దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. అనంతరం గౌడ పెద్ద మనిషి పుట్ట ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గీత కార్మికులు,గౌడ యువత తో కలిసి చిలువేరు సమ్మి గౌడ్ ను శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర బిక్షపతి,నల్లగొప్పుల సాయిలు, బుర్ర యాకయ్య , నల్లగొప్పుల వెంకన్న, నల్లగొప్పుల రాజేష్ , పూజల సుధాకర్, గడ్డం శ్రీనివాస్, అనంతుల నాగరాజు ,అనంతుల రాజు ,మారగొని సైదులు, మారగోని వెంకన్న ,చీకటి ప్రశాంత్, గంగాపురం కిరణ్ ,పూజల తరుణ్ ,గుణగంటి సతీష్ ,అనంతల సతీష్ ,వడ్లకొండ సుధాకర్ , మారగోని నరేష్ లతో పాటు బీసి నాయకులు సామల నర్సయ్య,గండి వేరేందర్ గౌడ్,రాజా,కళాధర్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ముత్తినేని సోమేశ్వర్ రావు



**తొర్రూరు, మే 2 ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పాలకుర్తి నియోజక వర్గం అధికార ప్రతినిధిగా పార్టీ సీనియర్ నాయకులు ము త్తినేని సోమేశ్వరరావు నియమితులయ్యారు.ఈ మేరకు ఏఐసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ మీడియా వ్యవహారాల ఇన్చార్జ్ సుజాత పాల్ నియామక పత్రాన్ని అందజేశారు. సోమేశ్వరరావు 1995లో తొర్రూరు ఎంపీటీసీగా , 1998లో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, 2001లో డీసీసీ ఉపాధ్యక్షునిగా, ఉమ్మ డి వరంగల్ జిల్లా శిక్షణ తరగతుల చైర్మన్ గా, 2004లో కాంగ్రె స్ నియోజకవర్గ ఇన్చార్జిగా , 2005 పీసీసీ సభ్యునిగా పనిచేశా రు. ఈ సందర్భంగా ముత్తినేని మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని, కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జ్ కత్తి వెంకటస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొల్లూరులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**హమాలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టో అందజేస్తున్న ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు.**

ఆలేరు, మే 2, (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంద్రాజు వెంకటేశ్వర రాజు లు హమాలీలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలేరు శాసనసభ్యుడు, ప్రభుత్వ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు గురువారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గడపగడప ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా అమాలి కూలీల కు కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రం అందజేసి కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు హస్తంకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దీప, దూసరి మురళి, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, వార్డు సభ్యుడు కనికరం మహేందర్, గాజుల దశరథ, మస్తాన్ బిక్షపతి, కొంతం వెంకటేష్, చిన్నం సతీష్, ధారా రంగయ్య, బీసీ కిష్టయ్య తదితరులు ఉన్నారు.

# టంగుటూరు గ్రామంలో బిజెపి ఎన్నికల ప్రచారం.

**టంగుటూరులో ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు.**

ఆలేరు, మార్చి 2, (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు స్థానానికి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గుర్తు కమలం పువ్వుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ బిజెపి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం



ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, దేశ సమగ్రతకు మోడీ కట్టుబడి అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాడని, ప్రపంచంలోనే భారత్కు గొప్ప గుర్తింపు తెచ్చిన మోడీ హయాంలో దేశంలో శాంతిత్వం వెలివిరిచిందని అన్నారు. మూడోసారి మోడీ ఎన్నికకు దేశ ప్రజలు సహకరించాలని, భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న డాక్టర్ బూర నర్సయ్య కొడుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఆలేరు మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, బజరంగ్ దళ్ ఆలేరు మండల అధ్యక్షుడు దూడల నగేష్ గౌడ్, శక్తి కేంద్ర ఇన్చార్జి వడ్డేపల్లి కిషన్, గ్రామ ప్రధాన కార్యదర్శి చింతకింది వెంకటేష్, బూత్ అధ్యక్షుడు చింతకింది నాగరాజు, గ్రామ ఉపాధ్యక్షుడు ముదిగొండ సత్యనారాయణ, సీనియర్ నాయకుడు నీల అభిలాష గుప్త, గ్రామ యువ మోర్చా అధ్యక్షుడు జన్నె మహిపాల్, నాయకులు ఎలగందుల నాగరాజు, చింతకింది భాస్కర్, బూర నర్సయ్య గౌడ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్ గా ఎండీ వాజీద్ నియామకం

భువనగిరి,మే 2 ప్రజాజ్యోతిజి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి నియోజకవర్గం సేవాదళ్,ఇంచార్జ్ గా ఎండీ వాజీద్ ను నియమిస్తూ రాష్ట్ర



అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఉత్తర్వులు జారీ చేసారు. నియామకాపత్రాన్ని భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వాజీద్ మాట్లాడుతూ,పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి,గెలుపే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాల్ రాజ్,మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ ఎండీ మజహర్,బెండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలి

**సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్.**

ఆలేరు, మే 2, (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, సెంట్రల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం ఆలేరు పట్టణంలోని వైశ్య భవనంలో ఏర్పాటు చేసిన



సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వైశ్య కార్పొరేషన్ మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీకి మనమందరం రుణపడి ఉన్నామని, అందుకు కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైశ్య సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అయిత వెంకటేష్, సముద్రాల సత్యనారాయణ, గంప కృష్ణ, బజ్జూరి రవీందర్, కస్తూరి వెంకటేష్, సముద్రాల రవి, సాయిబాబా, పొద్దుటూరు రమేష్, సముద్రాల వెంకట్, సముద్రాల శ్రీనివాస్, నాల్గవ వార్డు కౌన్సిలర్ శమంత రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకవరం మోహన్ రావు, సందల సురేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల అభినందించిన రామకృష్ణ విద్యాలయ ప్రధాన ఆచార్యులు

బండి రాజుల శంకర్.

పదవ తరగతి విద్యార్థులను సన్మానించిన బండి రాజుల శంకర్.

ఆలేరు, మే 2, (ప్రజాజ్యోతి): పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయం పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఆ స్కూలు ప్రధానాచార్యులు బండి రాజుల శంకర్ పదవ తరగతి విద్యార్థులను



అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రామకృష్ణ విద్యాలయం నుండి 38 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ ఫలితాలలో 10 జిపిఏ సాధించిన దొంతిరి శివ కార్తీక్ రెడ్డి, జిపిఎస్ సాధించిన పదిమంది విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే నారాయణరెడ్డి అభినందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ విద్యార్థులను శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్, ఆచార్యుల బృందం తదితరులు విద్యార్థులను అభినందించారు.

# "రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం

**అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం**

**కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారంలో బర్రె జహంగీర్**

భువనగిరి,మే 2 (ప్రజాజ్యోతి) కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీల రిజర్వేషన్లు ఎత్తి వేస్తుందని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని,పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే,సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఐదు గ్యారెంటీ సంక్షేమ పథకాలను వినియో గించుకోవాలని ప్రజలకు వివరించారు. మహిళల సంక్షేమం కోసం పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి సీఎం



రేవంత్ రెడ్డికి దక్కుతుం దన్నారు. ఇప్పటికే ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేసి మిగిలిన అన్ని గ్యారెం టీలను,హామీలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్దంగా ఉన్నారని అన్నారు. కాగా బీజేపీకి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని,రిజర్వేషన్ రద్దు చేస్తారని, ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా కట్టబెడుతూ లబ్ధిపొందు తున్నారన్నారు. ఈ ఎన్నికలు కీలకంగా,మారాయని, ప్రమాదకర బీజేపీ పట్ల అప్రమత్తంగా,ఉండవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిఒక్కరు ఆదరించి పెద్ద ఎత్తున ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా,చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్య క్రమంలో చల్ల కిషోర్,బట్టు మహేందర్,కోళ్ల విశ్వనాథం, భూషపాక బిక్షపతి,పడిగల రమేష్,రావుల నర్సిహ్మ, చిల్వేర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం


తుంగతుర్తి మే 2 (ప్రజా జ్యోతి) లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం సాగుతోంది. మండల పరిధిలోని గానుగ బండ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ తో కలిసి ప్రతి ఇంటింటికి తిరుగు బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... నేడు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోరుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నాయకత్వంలో నిర్వహించే రోడ్ షో కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని కోరారు. గతంలో చేసిన అభివృద్ధి పనులే బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తాయని తెలిపారు.

తెలంగాణ ప్రజలకు 6 గ్యారంటీల హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా ఓటు అడిగే నైతికహక్కు లేదని సీతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కుశలవ రెడ్డి, దుర్గయ్య, పరమేష్, సోమయ్య, సూర్యప్రకాష్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం.

ఆలేరు పట్టణ ప్రజలను కలుసుకున్న కాంగ్రెస్ నాయకులు.

ఆలేరు, మే 2,(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ తరపున భువనగిరి పార్లమెంటు నానికి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు హస్తముకు ఓటు వేయాలని గురువారం ఆలేరు పట్టణంలోని 11వ వార్డు 179వ బూతులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సింగిల్ విండో డైరెక్టర్ కట్టేకొమ్ముల



విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని ప్రజా ఆమోద యోగ్యమైన సంక్షేమ పథకాలను తెస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి సంపత్, వీళ్ళ యువసేన ఉపాధ్యక్షుడు అయిలీ భార్గవ్, యువజన కాంగ్రెస్ నాయకులు పుట్ట మల్లేష్, గొంతుక నితీష్ కుమార్ రెడ్డి, చలమల సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# మీ సేవకు సాటేదీ.

**తాగునీటి సరఫరాకు సడెన్ బ్రేక్**

**యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు**

**మండుటెండలో, అర్ధరాత్రి లోనూ ఆగని పనులు**

**48 గంటల్లోనే నీటిని అందించిన సిబ్బంది ఘనత**



నాగారం మే 02 ప్రజా జ్యోతి. ప్రభుత్వ ఉద్యోగి అంటే సేవకు బాధ్యతకు నిదర్శనంగా నిలిచాడు మండల పరిధిలోని వర్ధమానుకోట మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి జలగం. అంబేద్కర్ . తన పేరులోని మహనీయుడు బాబాసాహెబ్ స్ఫూర్తిగా విధి నిర్వహణలో మేటిగా నిలిచాడు. ప్రభుత్వ ఆశయాలకు ,ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు శ్రమిస్తూ గ్రామ ప్రజల మన్నలను అందుకుంటున్నాడు. సమస్య ఏదైనా. సమయం ఎప్పుడైనా గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో సకాలంలో పరిష్కరిస్తున్న తీరు శ్లాఘనీయం. ఇటీవలి తాగునీటి సరఫరా సమస్య ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. మూడు రోజుల క్రితం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం పక్కన గల తాగునీటి సరఫరా ఆఫ్– ఆన్ లు విరిగిపోయాయి. దీంతో గ్రామంలో మంచినీటి పంపిణీ నిలిచిపోయింది. అసలే వేసవికాలం కావడంతో ప్రజలు కనీస నీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓవైపు ప్రభుత్వ యంత్రాంగం అంతా ఎన్నికల విధుల్లో ఉండడం , మరోవైపు గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో సమస్య జటిలంగా మారింది. ఈ విపత్కర పరిస్థితుల్లో రంగంలోకి దిగిన పంచాయతీ సెక్రెటరీ అంబేద్కర్ గ్రామ సిబ్బంది సహకారంతో సమస్య పరిష్కారానికి చొరవ చూపాడు. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ద్వారా నిధులు సమీకరించి, అవసరమైన పైప్ లైన్ సామగ్రి తెప్పించాడు. రెండు రోజులపాటు నిర్విరామంగా సిబ్బందికి అందుబాటులో ఉంటూ పనులను స్వయంగా పర్యవేక్షించాడు. గ్రామపంచాయతీ సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ వారు ఎండ బారిన పడకుండా టెంటు వేసి నీడతో పాటు మంచి నీరు ఏర్పాటు చేశాడు. ఎప్పటికప్పుడు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకొని,యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాడు. ప్రజల దాహార్తిని తీర్చాలని అర్ధరాత్రి కూడా లైట్లు ఏర్పాటు చేయించి స్వయంగా పనులను పర్యవేక్షించాడు. మళ్లీ గురువారం తెల్లవారుజామునే పనులు పునః ప్రారంభించి మధ్యాహ్నం వరకే సమస్యను పరిష్కరించాడు. వెనువెంటనే నీటి సరఫరా చేయించాడు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి దారా. శ్రీనివాస్ స్వయంగా గ్రామానికి విచ్చేసి, కార్యదర్శి ,సిబ్బందిని అభినందించారు. ఈ క్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తో పాటు సిబ్బంది సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులైనా కార్యదక్షత చూపారని పలువురు కొనియాడారు. ఇలాంటి గ్రామ పంచాయతీ సిబ్బందికి తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామస్థులు ముక్త కంఠంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంచాయతీ పాలకవర్గం కన్నా అధికారుల పాలన లోనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని కొందరు వాఖ్యానించడం కొసమెరుపు. ఇందుకు ఇసుక అక్రమ రవాణా నిరోధం, అడ్డగోలు ఇళ్ల నిర్మాణాలకు నోటీసులు, చట్టాల ఉల్లంఘనలపై ఉక్కుపాదం వంటి అంశాలను గుర్తు చేస్తున్నారు. ఇలాంటి నిఖార్సైన గ్రామ పంచాయతీ ఉద్యోగులకు ఉన్నతాధికారులు పూర్తిగా సహకరిస్తే అద్భుత ఫలితాలు ఉంటాయని మేధావులు సూచిస్తున్నారు.

# అనారోగ్యంతో బిఆర్ఎస్ కార్యకర్త మృతి

తుంగతుర్తి మే 2 (ప్రజా జ్యోతి)

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త మాశెట్టి సోమయ్య అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య గ్రామానికి చేరుకోని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సోమయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గత ఎమ్మెల్యే ఎన్నికలతో పాటు సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొని అందరిని ఉత్సాహపరుస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. సీతయ్య వెంట గ్రామ శాఖ అధ్యక్షులు దేశ బోయిన హరీష్ యాదవ్, మండల నాయకులు తునికి సాయిలు, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, ఐతరాజు అంజయ్య,బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# సాయి గూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా నల్ల మాస రమేష్.

ఆలేరు, మే 2,(ప్రజాజ్యోతి): ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని సాయి సాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నల్ల మాస రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఆలేరు ఇంద్ర కాంగ్రెస్ భవనంలో జరిగిన గ్రామ కార్యకర్తల సమావేశంలో నూతన అధ్యక్ష కమిటీని పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏం ఏ ఎజాజ్, సింగిల్ విండో డైరెక్టర్ కట్టేగోమ్ముల సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా గ్యార సురేష్, కార్యదర్శిగా గజ్జెల శేఖర్, కోశాధికారిగా శ్రీ రామోజు రమేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు మల్లేష్, సలహాదారులుగా గ్యార సంపత్, ముద్దేపాక



నరసయ్య, సిహెచ్ శ్రీను, దంతూరి వెంకటేష్, ఆలేటి వెంకటేష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు నల్ల మాస కృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఊటుకూరి సురేష్, భీమ గాని ప్రభు, గంగాధరి ఉపేందర్, బొడ్డు మల్లేష్, బైరీ జ్ఞానేందర్, రామ్ మల్లేష్, ఎండి జావిద్, ఎండి మక్బూల్, పిల్లుట్ల శేషాద్రి, భీమ గాని సాయిరాం, ముద్దిపాక రమేష్, ముద్దిపాక వరప్రసాద్, భీమ గాని చంటి తదితరులు ఉన్నారు.

# సాయిబాబా ఆలయంలో భక్తులకు అన్నదానం.

ఆలేరు, మే2, (ప్రజాజ్యోతి):ఆలేరు పట్టణంలోని సాయిబాబా దేవాలయములో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆలేరు పిఏసిఎస్ వైస్ చైర్ పర్సన్ చింతకింది చంద్రకళ మురహరీ దంపతులు పాల్గొన్నారు. చంద్రకళ. మురహారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ పూజారి వారికి శుభాశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు.



### జల్లపల్లి ఆబాదిలో ఉపాధి హామీ
## కూలీలతో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం



కోటగిరి, మే 2, ప్రజా జ్యోతి. పోతంగల్ మండలం జల్లా పల్లి ఆబాది గ్రామంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారం నిర్వహించిన మండల మాజి కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఎంఎ హకీమ్‌హా ఉపాధిహామీ కూలీలతో ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్‌హాకాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కర్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు పేదలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఉపాధి హామీ పథకం చట్టం తీసుకువచ్చిన వంద రోజులు పని కల్పించిన కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాల పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం మరియు బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలను పట్టించుకోలేదు అని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది ఉపాధి హామీ కూలీలకు రోజువారి 400 రూపాయలు చెల్లిస్తుందని ఎంఎ డాక్టర్ హకీమ్ తెలిపారు ఎన్నికల ప్రచారంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ధనరాజ్, ఏసు, డాక్టర్ సజ్జాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ రంగ సంస్థలను
## అమ్మేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించండి

– ఐఎఫ్‌టీయు నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ పిలుపు
– ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో ఘనంగా 138వ మే డే వారోత్సవాలు



సిరికొండ,మే 02 (ప్రజా జ్యోతి) దేశంలో కార్మిక వర్గ హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అమ్మి వేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి గద్దె దించాలని ఐ.ఎఫ్.టి.యు. నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గురువారం సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో 138వ మే డే వారోత్సవాలాను పురస్కరించుకొని ఎర్రజెండాలు ఎగురవేసి చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఆర్. రమేష్ మాట్లాడుతూ..... దేశంలో కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక రక్షణ చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి, కార్మిక హక్కులను కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమాన్ని విస్మరించి, పెట్టుబడిదారి వర్గాలకు భజన చేస్తున్న మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ, ఉపాధి , పని భద్రత కల్పించాలని, కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేసి, స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో కార్మిక, కర్షక ,ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి, గద్దె దించాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంకు సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఎం. లింబాద్రి, మండల నాయకులు ఈ. రమేష్ లు ప్రసంగించగా,సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, పి. రమ, మండల నాయకులు బి. కిషోర్, కట్ట. రాములు, బి. సర్పంచ్ సాయిలు, ఎస్. కిషోర్, ఆర్. పుష్పలత, ఎం. ప్రదీప్, టి.మనోజ్, ఎస్. రాజేశ్వర్, బి. లావణ్య, ఎస్. లత తదితరులు పాల్గొన్నారు.

## నూతన దివ్యాంగుల యూనియన్ ఏర్పాటు



సిరికొండ, మే 2 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో గురువారం నూతనంగా దివ్యాంగుల యూనియన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు నూతన అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు ముందుగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులను చిన్నచూపు చూస్తున్నారని ఎక్కడికి వెళ్లినా వారికి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లుతుందని సమాజంలో తాము కూడా అందరితో సమానమని తమకు కూడా మర్యాదలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రతి గ్రామంలో ప్రతినెల 10వ తేదీన సమావేశం నిర్వహించబడుతుందని ఆయా గ్రామాలలో దివ్యాంగులకు ఒకరోజు ముందుగానే సమాచారం అందించబడుతుందని తెలిపారు నూతన కమిటీ మండల అధ్యక్షులుగా శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా పి.రాజశ్రీ,కార్యదర్శిగా లింగం పెద్దవాల్గోట్, సహాయ కార్యదర్శిగా ఏ.విజయ్ చీమన్ పల్లి,కోశాధికారిగా బోయిడి మంజుల సిరికొండ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపైన నమ్మకంతో అధ్యక్ష పదవిని అప్పగించినందుకు బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో సఫీయా బేగం,అరుణ జ్యోతి,దేవేంద్ర, అంబర్ లాల్,ఆంజనేయులు,ప్రశాంత్,పోతన్న,అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తూంపల్లి టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్‌లో చేరిక



సిరికొండ, మే 2 (ప్రజా జ్యోతి) మండలంలోని తూంపల్లి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏశాల మహేందర్ గురువారం డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజులలో తాము ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని 6 గ్యారంటీలను అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి తాను కూడా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, స్థానిక జడ్పిటిసి మాలవత్ మాన్సింగ్ నాయక్, బాలరాజు నాయక్, తూంపల్లి ఎంపీటీసీ లింగం, సొసైటీ డైరెక్టర్ లక్ష్మణ్, రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ పాలన అవసరం

– రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు శోభారాణి



సిరికొండ, మే 02 (ప్రజా జ్యోతి) కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎంతైనా అవసరం ఉందని,ఇందుకోసం ప్రతి ఒక్కరం కష్టపడి రాహుల్ గాంధీ ని గెలిపించుకోవాలని, అందుకోసం పార్లిమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.గురువారం మండలంలోని చిన్న వాల్గోట్, పెద్దవాల్గోట్, పోతునూర్ గ్రామాలలో ఉపాధిహామీ పని జరుగుతున్న ప్రదేశంలో వెళ్లి కూలీలతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని,బిఆర్ఎస్,బిజెపి పార్టీల అబద్ధపు మాటలను నమ్మవద్దని,వారికి గట్టి గుణపాఠం చెప్పాలని కోరారు.6 గ్యారంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా ఉందని,ప్రజలు విశ్వసించి ఓటు మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, మండల అధ్యక్షుడు బాకారం రవి,నర్సారెడ్డి, చిన్నవాల్గోట్ గ్రామశాఖ అధ్యక్షుడు రొండ్ల గోవర్ధన్, బాడాల మహిపాల్,ప్యాట్ల లింబాద్రి, బుచ్చన్న, బాబు ప్రసాద్,రమేష్ గౌడ్, రాములు, రమేష్, నర్సారెడ్డి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పెర్కిట్ బస్టాండ్‌లో కంట్రోలర్ లేక అవస్థలు



ఆర్మూర్(ప్రజాజ్యోతి) మే2: ఆర్మూర్ మండలంలోని పెర్కిట్ బస్టాండ్‌లో కంట్రోలర్ లేకపోవడం వలన ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కంట్రోలర్ లేక ఎప్పుడూ ఏ బస్సు వస్తుందో తెలియక ప్రయాణికులు అసౌకర్యానికి గురి అవుతున్నారు. ఆటోలు బస్టాండ్ లోపలికి వచ్చి ప్రయాణికులను తీసుకెళ్తున్నారు.కంట్రోలర్ లేక ప్రయాణికులకు బస్టాండ్ పరిపాలన నిర్వహణ గాడి తప్పి అస్తవ్యస్తంగా మారింది. దొంగ ఎవరో దొర ఎవరో తెలియకుండా ఆర్టీసి అధికారులు బస్టాండ్ ను గాలికి వదిలేసి చోద్యం చూస్తున్నారని, ప్రయాణికులు తీవ్ర నిరసన తెలియజేస్తున్నారు.బస్టాండ్ ను కంట్రోల్ చేయడానికి వెంటనే కంట్రోలర్ ను నియమించాలని, ఎండలు తీవ్రమైతున్న ఈ సందర్భంగా చలివేంద్రాన్ని కూడా ఏర్పాటుచేయలేక ప్రజల దాహార్తిని తీర్చలేక ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న ఆర్టీసి అధికారులపై ప్రయాణీకులు కోపంగా ఉన్నారు.వెంటనే కంట్రోలర్ ను నియమించి ప్రజలకు అందుబాటులో ప్రయాణ వసతులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు డిపో మేనేజర్ ను కోరుతున్నారు.

### బీఆర్ఎస్ ఎంపీ
## గెలుపు కోసం కార్యకర్తలకు తప్పని తిప్పలు.?



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 2 కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని రాజమ్మ తండా పరిధిలో గల ఉపాధి హామీలకు మాట ముచ్చట మాట్లాడిన ఎల్లారెడ్డి కాంసెన్సీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ కేవలం బిఆర్ఎస్ పార్టీ అంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం ఎంపీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ప్రజల కోసం వాళ్ళ దాహార్తి తీర్చడానికి ఉపాధి హామీ కూలీలకు వాటర్ సంచులను అందజేయడానికి, కార్యకర్తలకు తప్పని తిప్పలు ఉపాధి హామీ పనుల నిమిత్తం పనికి వెళ్లిన ప్రజల యొక్క ఓటు బ్యాంకు కోసం బిఆర్ఎస్ నేతలు , సీనియర్ కార్యకర్తలు, వాళ్లు చేసే సేవలు సపర్యాలు అంతా ఇంతా కాదు..? ఎంపీ గెలుపు ధీమాపై వ్యక్తం చేస్తున్న సీనియర్ కార్యకర్తలు.

### కామారెడ్డి అడ్లూరు ఎస్సీ
## కాలనీలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం

– జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 2 నేటి నుండి కామారెడ్డి మండలంలోని అడ్లూర్, అడ్లూర్ ఎస్సి కాలనీలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు అన్నారు. గురువారం కామారెడ్డి మండలం అడ్లూర్, ఇస్రోజివాడ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి పరిశీలించారు. అడ్లూర్ లో కేంద్రాలను ధాన్యం రాసులు వస్తున్నందున కేంద్రాలను ఏర్పాటు చేసి మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. కాగా జిల్లాలో ఇప్పటి వరకు 28,189 మంది రైతుల నుండి 342 కోట్ల విలువగల ఒక లక్ష 55 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 235 కోట్లు చెల్లించామని అన్నారు. ఇదే రోజు గత సంవత్సరం యాసంగిలో 45,483 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 13 కోట్ల 79 లక్షలు చెల్లించామని, గత సంవత్సరంతో పోలిస్తే రికార్డు స్థాయిలో ఒక లక్ష 10 వేల మెట్రిక్ టన్నుల మేర అధికంగా ధాన్యం కొనుగోళ్లు చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడంతో పాటు ధాన్యం వచ్చిన వెంటనే తూకం వేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తూ వెంటవెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి డబ్బులను రైతుల ఖాతాలో వేస్తున్నామన్నారు. రైతులు కూడా ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి, తాళ్లు లేకుండా , 17 శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాల మేరకు ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందవలసినదిగా సూచించారు. కేంద్రం నిర్వాహకులు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందు కలగకుండా అవసరమైన గొనె సంచులు, టార్పాలిన్లు అందించాలన్నారు. . మిల్లర్లు కూడా ఎటువంటి కటింగ్ లు చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్
## శెట్కార్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

– వడ్డేపల్లి సుభాష్ రెడ్డి





కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 2 జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. అని ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎల్లారెడ్డి పట్టణంలో తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ అన్ని మండల ముఖ్య నాయకుల సమావేశంలో వడ్డేపల్లి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు. వారి వారి బూతులలో కష్టపడి కాంగ్రెస్ పార్టీకి లీడ్ తీసుకురావాలని ముఖ్య నాయకులకు సూచించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత గొంతుకు ఆపరేషన్ జరిగిన తర్వాత మొదటిసారి నియోజకవర్గానికి విచ్చేసిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి కి కార్యకర్తలు పరామర్శించి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## మూడోసారి మోడీని మళ్లీ ప్రధాని చేద్దాం



సిరికొండ, మే 02 (ప్రజా జ్యోతి) పార్లిమెంట్ ఎన్నికలలో మళ్ళీ ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని గెలిపించాలని బిజెపి జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్ అన్నారు.గురువారం మండలములోని కొండాపూర్ గ్రామంలో ఉపాధిహామి కూలీలతో మాట్లాడారు.పని పని ప్రదేశానికి వెళ్లి కూలీలకు మోడీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.మూడవసారి మోడీని గెలిపిస్తే ఇల్లులేని వారికి పక్క ఇల్లు నిర్మించి ఇస్తారని తెలిపారు.బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, కనగందుల గోపి, శ్రీనివాస్ సంద్ర శంకర్, రామస్వామి, లిమ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## యూత్ పిల్లలకి క్రీడా సామాగ్రి అందజేత



సిరికొండ, మే 02 (ప్రజా జ్యోతి) మండలంలోని పందిమడుగు గ్రామ యువకులకు నిజామాబాద్ జిల్లా గోసంగి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుంకరపల్లి సాయన్న ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్స్, మరియు టీ షర్ట్స్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... యువకులు క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలని,ఓటమి గెలుపుకు నాంది అని ,క్రీడలలో శత్రుత్వం పెంచుకోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సర్ధాని గంగా నర్సయ్య,జిల్లా కమిటీ సభ్యులు సర్ధాని ధర్మపురి,కనకయ్య,శ్రీను,నాగరాజు,భాస్కర్,మల్లేష్,నడిపి నర్సయ్య,సత్యనారాయణ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి జిల్లా
## కేంద్రంలో ఈనెల 3న జాబ్ మేళా

– ఐఐటీ ప్రిన్సిపల్ శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 2. కేంద్రంలోఈనెల 3న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని శ్రావణి ఐటిఐ కాలేజీలో జాబ్ మేళా ఉంటుందని చెప్పారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ చదివిన నిరుద్యోగులు అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. పలు కంపెనీలకు చెందిన ప్రతినిధుల ఆధ్వర్యంలో జాబ్ మేళా కొనసాగుతుందని, పూర్తి వివరాలకు సెల్ నెంబర్9989982929 ను సంప్రదించాలని ఆయన వెల్లడించారు.

### మెజీషియన్ పెండ్లి రోజు
## వృద్ధాశ్రమంలో అన్నదానం






కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 2 మెజీషియన్ సంతోష్ భవాని దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకొని గురువారం కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి లోగల వృద్ధాశ్రమలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెజీషియన్ సంతోష్ మాట్లాడుతూ ఎవరు లేని వృద్దులు, అనాధల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో గల 35 మంది వృద్ధులకు అన్నదానం చేశానన్నారు.



## రోడ్డుపైనే మురుగునీరు

**దుర్గంధంతో ప్రజల అవస్థలు....**

**అల్లాదుర్గం మే 2 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన అల్లాదుర్గం బస్టాండ్ సమీపంలోని మెయిన్ రోడ్డు పై గత పది రోజులుగా మురుగునీరు ప్రవహిస్తుంది.బస్ స్టాండ్ సమీపంలోని నాల చెత్తాచెదారంతో నిండిపోవడంతో మురుగునీరు పైకి వచ్చి ప్రధాన రహదారిపై ప్రవహిస్తూ దుర్గంధం వేదజల్లుతోంది.మండల కేంద్రమైన అల్లాదుర్గం గ్రామానికి రోజు వచ్చే ప్రజలతో పాటు ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే భేతాలస్వామి ఉత్సవాలకు పలు గ్రామాల నుండి వచ్చే భక్తులు మురికినీరుపై నుండి వెళ్లాల్సి రావడంతో అధికారుల నిర్లక్ష్య తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.రెండుమూడు రోజులుగా మురుగునీరు వెళ్లేందుకు పంచాయతీ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్న సమస్య తీరడం లేదు.పది సంవత్సరాల క్రితం బస్ స్టాండు ప్రాంతంలో ప్రధాన రహదారి అనుకోని నిర్మించిన నాలాకు గత పాలకులు ఎటువంటి మరమ్మతులు చేయకపోవడంతో చెత్తాచెదరం నిండిపోయి ప్రస్తుత పరిస్థితి ఏర్పడింది.అనునిత్యం పోస్టాఫీస్,బ్యాంక్ సేవాలకోసం వచ్చే వాహనదారులకు ముక్కులు పగిలేలా దుర్గంధం వెలజల్లుతోంది. దుర్గంధం తో వ్యాపార వర్తకులు సైతం తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వాపోతున్నారు.వెంటనే అధికారులు స్పందించి మురికి కాలువలోని చెత్తను తొలగించేలా చర్యలు చేపట్టి తమ సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## చలో నర్సాపూర్

*** కొల్చారం నుండి భారీ బైక్ ర్యాలీ**

**ముఖ్యఅతిథిగా విచేస్తున్న**

*** పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**కొల్చారం ప్రజాజ్యోతి:** నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో శుక్రవా రం నిర్వహిస్తున్న కార్నర్ మీటింగ్ కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సం గారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పట్టణానికి విచ్చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ తెలిపారు.ఉదయం కుల్చా రం మండల కేంద్రం నుండి 9 గంటలకు బైక్ ర్యాలీ మొదలవుతుంద న్నారు. ప్రతి గ్రామం బూతు నుండి 10 బైకులు తగ్గకుండా అందరూ తరలి వచ్చి బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. మండలం కేంద్రం నుండి 300 బైక్లతో 9 గంటలకు మొదలైన బైక్ ర్యాలీ 10 గంటలకు నర్సాపూర్ చేరుకోవాలన్నారు.11 గంటలకు జగ్గారెడ్డి కార్నర్ మీటింగ్ ఉంటుంది కనుక పెద్ద ఎత్తున తరలి వెళ్లాల న్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయు లు గౌడ్, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిలు ముల సుహాసిన్ రెడ్డి, మరియు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొంటున్నట్టు మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు.

## వంట మనిషి పాత్ర మరువలేనిది

**టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్**



**మెదక్ ప్రజాజ్యోతి :** సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు రుచికరమైన భోజనమాందించే వంట మనుషుల పాత్ర మరువలేనిదని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక టీఎన్జీవో భవన్లో షెడ్యూల్డ్ కులాల వసతి గృహ సంక్షేమ అధికారి శివరాం ఆధ్వర్యంలో జరిగిన తోట లక్ష్మి, వంట మనిషి ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశంలో ప్రసంగించారు. ఇంట్లో తమ పిల్లల కొరకు రుచికరమైన భోజనం ఏ విధంగా వండి పెడతారో అదేవిధంగా వసతి గృహంలో ఉండే విద్యార్థిని విద్యార్థులకు ఒక తల్లిగా ఆరోగ్యకరమైన భోజనం అందించి వారి సంక్షేమం కోసం ఎంతగానో పాటుపడుతున్నారని వారి సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారులు జయరాజ్, శాంతాబాయి, మల్లేశం, దత్తు, పర్యవేక్షకులు గోపాల్, సత్యనారాయణ, రమేష్, సంక్షేమ శాఖల సిబ్బంది, లక్ష్మి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**మెదక్ నిజాంపేట్ ప్రజాజ్యోతి :** మెదక్ నియోజకవర్గం నిజాంపేట మండలం చెలిమెడ గ్రామానికి చెందిన ముదిరాజ్ సోదరులు మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అమలు చేయని హామీల గురించి, తెలంగాణకు మొండిచెయ్యి చూపించిన బిజెపి గురించి ఇంటింటా ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో కంటారెడ్డి తిరుపతి రెడ్డి, తదితరులు ఉన్నారు.



# ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం


**కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి**

*** మైక్రో అబ్జర్వర్‌లకు, సెక్టర్ ఆఫీసర్స్‌కు శిక్షణ కార్యక్రమం**



**మెదక్ ప్రజాజ్యోతి :** పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ హాలులో మైక్రో అబ్జర్వర్ల కు, సెక్టర్ ఆఫీసర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్ర మంలో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు పాల్గొని సమర్థవంతంగా నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, జరుగబోయో లోక్ సభ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రం లోని ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను అంకితభావంతో నిర్వహిస్తునే పోలింగ్ బృందంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అవసరం మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీం కు తగు సూచనలు చేయవచ్చునని తెలిపారు.ఈ నెల 13 న పోలింగ్ ఉన్నందున మెదక్ జిల్లా లో ఉన్న రెండు నియోజకవర్గాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్స్ ను కేటాయించారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ తరువాత ఓటరు తాను ఓటు ఎవరికి వేశాననే విషయాన్ని బయటపెట్టకుండా చూడాలని, వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో కనీస వసతులు ఉండేలా చూడాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే క్రమంలో ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ అధికారులు మైక్రో అబ్జర్వర్ లు సమర్పించే నివేదికలు అత్యంత కీలకం గా ఉంటాయని ,మాక్ పోలింగ్ పూర్తయిన తర్వాత వాటిని క్లియర్ చేయకుండా ఎన్నిక ప్రక్రియ మొదలు పెట్టకూడదని ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా ఎన్నికలు జరగాలని,ఎన్నికలు సజావుగా జరగడానికి పోలింగ్ ఏజెంట్ ల సహకారం అవసరం అని,ఎన్నికల నిర్వహణకు చెందిన ఏర్పాట్లను నిర్దిష్ట గడువులో గా పూర్తి చేసుకొని సన్నద్ధం గా ఉండా లని,అవసరం మేరకు మైక్రో అబ్జార్వర్లు పోలింగ్ కేంద్రం లో రిసెప్షన్ ప్రక్రియ లో పూర్తి సమయం కేటాయించేలా సిద్ధం గా ఉండాలని, మైక్రో అబ్జార్వర్ల అవగాహన కోసం రూపొం దించిన ప్రశ్నావళి లోని 18 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని, అట్టి అంశాల పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం వల్ల ఎన్నికల ప్రక్రియ సులభ తరం అవుతుందని అన్నారు.సెక్టార్ అధికారులకు రూట్ మ్యా ప్ పై పూర్తి సమాచారం కల్గివుండలన్నారు. జిల్లా రిటర్నింగ్ అధికారి/ కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..పోస్టల్ బ్యాలె ట్ , ఇంటి నుంచి ఓటు వేయడం , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలుకు చోటు లేకుండా చూడా లని,ఎన్నిక ముందు ఎన్నికల అనంతరం మైక్రో అబ్జర్వర్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సెక్టార్ అధికారులు పోలింగ్ పై పూ ర్తి అవగాహన కల్గివుండాలన్నారు.ఈ సందర్భం గా శిక్షకులు మైక్రో ఆబ్జార్వర్లకు వారు నిర్వర్తించు విధి, విధానాలను పవ ర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,తూప్రాన్ ఆర్డీఓ మాస్టర్ ట్రైనర్ జయచంద్ర రెడ్డి,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## 5 లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను పూర్తి చేయాలి



*** జిల్లా విద్యాధికారి రాధా కిషన్**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** మెదక్ జిల్లాలో అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో జూన్ 5వ తేదీ లోపు అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పెద్ద శంకరంపేట బాలుర ఉన్నత పాఠశాల. మూసాపేట తదితర పాఠశాలను ఆయన పరిశీలించారు.. అనంతరం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 562 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపిక అయ్యాయని ఈ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పన కోసం 20 కోట్ల 62 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వివరించారు.. జిల్లా కలెక్టర్ నిధులనుండి డబ్బులను విడుదల చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో తాగునీరు మైనర్ రిపైర్స్.. నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. వీటితోపాటు విద్యుత్.. బాలికల మరుగుదొడ్లు తదితర పనులను నాణ్యమైన వంతంగా చేపట్టాలన్నారు.. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను గ్రామస్తులే కాపాడుకోవాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం విట్టల్ విజయ్ కుమార్.. రామచంద్ర చారి.. ఎం ఐ ఎస్ సి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్‌పై కాషాయ జండా ఎగరడం ఖాయం

**ఓబిసి మోర్చా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్**



**అల్లాదుర్గం మే 02 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జైరాబాద్ పార్లమెంట్ పై కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఓబీసీ మోర్చా రాష్ట్ర పూర్వాధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్ ధీమా వ్యక్తం చేశారు. అల్లాదుర్గం మండల పరిధిలోని సీతా నగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో గురువారం పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశాన్ని, ఆర్థికంగా, సామాజికంగా సుస్థిరపరుస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని కొనియాడారు. సరిహద్దులో అంతర్గత భద్రత లో పడకుండా నిరంతరం శ్రమిస్తూ భారతదేశ ఆయుధ సంపత్తిని పెంచుతూ ప్రపంచంలోనే దేశానికి గుర్తింపు తెచ్చిన యోధుడన్నారు. ప్రపంచ దేశాలు గర్వించే విధంగా దేశం అభివృద్ధి చెందడం మోడీ వల్లే సాధ్యమైంది అని ఈ సార్వత్రిక ఎన్నికల్లో జైరాబాద్ పార్లమెంట్ ను అత్యధిక మెజార్టీతో బిజెపిని గెలిపించేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపైందన్నారు. బిజెపి హయంలో సంగారెడ్డి నాందేడ్ 161 రహదారి, నిజాంపేట్ బీదర్ రోడ్డు పనులు ప్రారంభం, ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా, ముద్ర, విశ్వకర్మ యోజన, గ్రామాల్లో సిసి రోడ్లు, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనాలు, ప్రతిఇంటిలో మరుగుదొడ్డి, స్వేచ్ఛ జల అభియాన్ తదితర కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్న మోడీ వల్లే దేశం అభివృద్ధి చెందే ఆస్కారం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఎంపీ బిబీ పాటిల్ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బిజెపి సీనియర్ నాయకులు బ్రహ్మం, రాములు, మండల నాయకులు శంకరయ్య, కృష్ణ, జైపాల్, రాజు, పెంటయ్య, రమేష్ సంతోష్, రవి తదితరులు ఉన్నారు.

## పదేళ్లలో పచ్చని పంటలు.. నాలుగు నెలలు ఎండిన పంటలు



**జగదేవపూర్, మే 2(ప్రజాజ్యోతి):**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాడిపంటలతో పల్లెలు కళకళలాడుతూ పచ్చని మాగాణిగా ఉన్న తెలంగాణ నేడు నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ఎండిన పంట పొలాలు తాగునీటి తండ్లాట కరువు పరిస్థితులు దాపురించాయని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం ఉమ్మడి జగదేవపూర్ మండలంలోని చిన్న కృష్ణాపూర్ గ్రామంలో ఉపాధి కూలీల వద్ద ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండ జాతుల సంక్షేమానికి కెసిఆర్ ఎన్నో సంక్షేమాలు పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. అలాగే ప్రాజెక్టులు నిర్మించడంతో పదేళ్ల పాటు పాటు పంటలు పండాయని వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలల్లోనే పల్లెల్లో కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆరోపించారు. ఏ గ్రామంలోకి వెళ్లిన ఎండిన పంటలు బీటలు వారిన భూములు చెరువు కుంటలు దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తాగనీటి సమస్య కోసం ప్రజలు తంటాలు పడుతున్నారని చెప్పారు.

మళ్లీ తెలంగాణకు మంచి రోజులు రావాలంటే పార్లమెంటులో బిఆర్ఎస్ గొంతు వినిపించాలంటే బిఆ ర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపిం చాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ బిజెపి మాటలు నమ్మితే మోసపోక తప్పదని విమర్శిం చారు. మంచి మనసున్న వెంకట్రామిరెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కనకయ్య, గణేష్, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ లక్ష్మణ్ రా జ్, నాయకులు కనకరాజు, దుర్గారెడ్డి, సంతోష్, రాజశేఖ ర్, చంద్రం, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

## కురుమ బిడ్డను భారీ మెజార్టీతో గెలిపించండి



**చేర్యాల ప్రజాజ్యోతి :** కురుమల ముద్దుబిడ్డ బీఆర్ఎస్ బోనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ, కురుమ సంఘం చేర్యాల మండల అధ్యక్షులు శెవల్ల రాజయ్య పిలుపునిచ్చారు. చేర్యాల మండలంలోని గుర్జకుంట గ్రామంలోని కురుమ కులస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా వెనుకబడిన నేపథ్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కురుమలను గుర్తించి క్యామ మల్లేష్‌కు భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించడం సంతోషకరమన్నారు. పార్లమెంటులో కురుమ కులస్తులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షాన తన గొంతుకను వినిపించేందుకు ముందుకు వస్తున్నాడని 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఒక బీసీ బిడ్డగా క్యామ మల్లేష్ ప్రజల పక్షాన పోరాటం చేసే వ్యక్తి అని ఆయన అన్నారు. కెసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ మండల అధ్యక్షురాలు మీస పార్వతి, నంగి సత్తయ్య, నంగి కనకయ్య, బొప్పనపల్లి మల్లేశం, బొప్పనపల్లి అయ్యల్లం, నంగి రాజయ్య, శెట్టే ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిజెపి మాటలు నమ్మి మోసపోవద్దు



**చిన్నకోడూర్, మే2(ప్రజాజ్యోతి):** కేంద్రంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. చేలకలపల్లి, కొచ్చగుట్టపల్లి గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లో వెంకట్రాంరెడ్డిని ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వెంకట్రారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ గుడిమల్ల రాజలింగం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,సుంచు రమేష్, పాల్గొన్నారు.



## బీజేపీ కాంగ్రెస్‌ల మాయ మాటలు నమ్మొద్దు

*** మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**

**మెదక్ పాపన్నపేట ప్రజాజ్యోతి :** కాంగ్రెస్‌ను నమ్మొద్దని.. బీజేపీ మాయలో పడొద్దని మెదక్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రం పాపన్నపేటలో మెదక్ లోక్ సభ స్థానం బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా సాలన్ చెరువులో ఉపాధి హామీ కూలీలను కలిసి వారితో ముచ్చటించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించగా గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. 420 హామీలు.. 6 గ్యారంటీలు ఇస్తామని ఉత్త మాటలు, ఉద్దెర హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఇప్పటికే ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని ఆరోపించారు.

## బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

*** పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్....**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బుజరాన్ పల్లి కమలాపూర్ టెన్కటి. ఆరేపల్లి గొట్టిముక్కుల కట్టెల వెంకటాపూర్ . మాడ్సెట్ పల్లి కోత్తపేట పెద్ద శంకరంపేట పట్టణంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు... భారతీయ జనతా పార్టీతోనే దేశ సుస్థిర అభివృద్ధి సాధ్యమని.. గత పది సంవత్సరాలలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.. మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ శ్రీహరి సాయిలు మంగలి కృష్ణ విజయ్ రాజు రమేష్ అనిల్ భాను లింగం రాజు బుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాజపాలో చేరికలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండలంలోని గౌతోజీగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్,బిఆర్ఎస్,పార్టీలకు చెందిన నాయకులు,యువకులు భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ రమణ రావు,మండల అధ్యక్షులు పెద్దపులి రవి,మండల ప్రధాన కార్యదర్శులు అశోక్ సాదుల, సుదర్శన్, నాగరాజు, స్వామి, అనిల్, సురేష్, నరేష్, భారత్,జశ్వంత్ ఆంజనేయులు, మహేష్, పి. మహేష్, శ్రీకాంత్, నాగరాజు, సురేష్, నరేష్ పెంటేష్, విష్ణు, శ్రీకాంత్, శేఖర్, హజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీల సంఖ్య పెంచాలి

**జగదేవపూర్, మే 2(ప్రజాజ్యోతి):** ఉపాధి పనిలో కూలీల సంఖ్య పెంచాలని డిఆర్డీఓ జయదేవ్ అర్య అన్నారు. గురువారం మండలంలోని రాయవరం, తిమ్మాపూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలి ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చెరువు కూడికతీత పనులు జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఉపాధి పనిని వినియోగించుకోవాలని కోరారు. ఎండలు మండిపోవడంతో కూలీలు వడదెబ్బ నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉదయం సాయంత్రం మాత్రమే ఉపాధి పనులను చేయాలని కోరారు. అలాగే ప్రతి రోజు ఓఆర్ఎస్ కలిపిన నీళ్లను తాగాలని కూలీలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి ,ఎంపీఓ శ్రీనివాస్ వర్మ ,ఎఫ్ ఏలు యాదగిరి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు , దివ్యాంగులకు ఇంటి వద్దకే ఓటింగ్ సౌకర్యం

**మే 4న ఇంటి వద్దకే ఓటింగ్ యంత్రాలు**

**-అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**-తాండూర్ ఆర్డీవో,చేవెళ్ల ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు**

తాండూర్ మే 2 ప్రజా జ్యోతి: ఈ నెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికలలో వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని వెసులుబాటు ఎన్నికల కమిషన్ కల్పించిందని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ



ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం రోజు తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గల వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో తాండూర్ ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సమక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలలో ఫారం 12-(డి ) ద్వారా దరఖాస్తు చేసుకున్న వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే ఓటు వేసే సౌకర్యం కల్పించడంతో మే 4న అధికారులు స్వయంగా వస్తారని గుర్తు చేశారు. తాండూర్ నియోజకవర్గంలోని 85 సంవత్సరాల పైబడిన వృద్ధులు 16 మంది కాగా దివ్యాంగులు 25 మంది మొత్తం 41 మంది ఇంటి వద్దనే ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు రూట్ల ద్వారా వీరికి ఓటింగ్ వసతి కల్పించడమైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్లు తారాసింగ్ , కిషన్ , వెంకటేష్, మునిరుద్దీన్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిలో భారీగా చేరికలు

మోమిన్పేట్ మే 2 (ప్రజా జ్యోతి) మో దిమాత్రమే సమగ్రమైన సుస్థిర మైన సమర్థవంతమైన పాలన ఇస్తున్నారని ఉద్దేశంతో బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నుండి. బిజెపి పార్టీలో చేరినట్లు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి మండల బిజెపి పార్టీ



అధ్యక్షులు ఎ ల్ లక్ష్మారెడ్డి తెలిపారు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సమక్షంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎల్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మోమిన్ పెట్ మండల పరిధిలోని మేక వనం పల్లి ఎంకేపల్లి గ్రామాల నుంచి మైపాల్ రెడ్డి వారి అనుచరులు వందమంది నాయకులు కార్యకర్తలుబి జె పి లొ చేరినట్లు తెలిపారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలన నచ్చి పార్టీలోకి వచ్చాము అన్నారు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు చేవెళ్ల పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు మళ్లీ నరేంద్ర మోడి ప్రధాని కావడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జి ఎస్ విజయభాస్కర్ రెడ్డి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి లీగల్ సెల్ కన్వీనర్ రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం 10 గంటల లోపు వృద్ధులు పిల్లలు ఇంట్లో ఉండే విధంగా చర్య తీసుకోవాలి

### గ్రామపంచాయతీ కార్యదర్శి భానుప్రియ

నవాబుపేట్ మే 2 (ప్రజా జ్యోతి) మండల పరిధిలో వేసవి కాలం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన గ్రామంలోని ప్రజలు ఎక్కువ శాతం నీడలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి భానుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలు వృద్ధులు చిన్నపిల్లలు ఉదయం పదిగంటల తర్వాత ఎండలో తిరగకుండా ఇంటిలోనే ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులకు వెళ్లి ఉపాధి కూలీలు ఉదయం ఆరు గంటల నుండి పది గంటలలోపు పని పూర్తి చేసుకొని ఇంటిలోనే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. అవసరమైతే తప్ప కానీ సమయంలో వృధాగా బయట తిరగకూడదు అన్నారు. బలహీనత అనిపించినప్పుడు ఓరిస్ ను వాటర్ లో కలిపి తీసుకోవాలన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలో ఇంటింటి ప్రచారంలో సీతా రంజిత్ రెడ్డి, పూజిత జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,మే02 (ప్రజాజ్యోతి): ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్.పూజిత జగదీశ్వర్ గౌడ్,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు.చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలో ఇంటింటికి నిర్వహించిన ప్రచారం పాల్గొన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం



కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్. జి.రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి.ఈ సందర్భంగా ప్రతి గడపలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,

తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,నల్లగండ్ల గ్రామ ప్రజలు,కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముదిరాజ్ లకు సరైన గుర్తింపు

### -ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన సభలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### -చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

తాండూర్ మే 2 ప్రజా జ్యోతి : కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు సముచిత స్థానం కల్పిస్తుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఏర్పాటుచేసిన ముదిరాజ్ల ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిలు మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్ లే తాండూర్ ఎమ్మెల్యేగా గెలిపించడంతో ముఖ్య పాత్ర పోషించారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మూడు నెల్లలోనే ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే గా విజయం సాధించిన తర్వాత హైదరాబాద్ హైవే కు దగ్గరలో విలువైన స్థలాన్ని ముదిరాజ్ లకు కేటాయించడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీతోనే ముదిరాజ్ లకు అన్ని రంగాలలో సరైన గుర్తింపు ఇస్తుందని చెప్పారు. ప్రస్తుతం ఈ నెల 13 న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతు నిల్చి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాండూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ముదిరాజ్ సంఘం సభ్యులు కృషి చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకుడు ఉత్తమ్ చంద్, కాంగ్రెస్ పార్టీ తాండూర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, బంటు మల్లప్ప,హన్మంతు, బాతుల వెంకటయ్య, బంటు వేణు, శ్రీకాంత్,రాము ముదిరాజ్,పెద్దేముల్ జెడ్పిటిసి దారసింగ్ తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ బస్సు యాత్ర కు అనూహ్య స్పందన వస్తుంది

### బిఆర్ఎస్ 12 ఎంపీ స్థానాలు గెలుస్తాయని వస్తున్న నివేదికలు

### మాజీ మంత్రి, మహేశ్వరం ఎంఎల్ఎ సబితా ఇంద్రా రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మే 02(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా పరిధిలోని వికారాబాద్ నియోజకవర్గం ధారూర్, పరిగి నియోజకవర్గంలోని మన్నెగూడ, తాండూరు



నియోజకవర్గాల్లో జరిగిన ప్రచార సభల్లో పాల్గొని బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్,మహేశ్వర రెడ్డి, రోహిత్ రెడ్డి,వికారాబాద్, పరిగి, పార్టీ ఇంచార్జ్ లు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, గట్టు రామచంద్రరావు, నాగేందర్ గౌడ్ తదితరులతో కలిసి విస్తృతంగా పర్యటించి సబితమ్మ క్యాడర్ లో జోష్ నింపారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, కేసీఆర్ బస్ యాత్రకు అన్యూహ్య స్పందన వస్తుందని, 12 సీట్లలో బీఆర్ఎస్ గెలుస్తుందని నివేదికలు రావటంతో బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కై కేసీఆర్ను 48 గంటలు ప్రచారానికి వెళ్లకుండా అడ్డుకున్నాయన్నారు. 5 నెలల్లో రేవంత్ పరిపాలన చూసి కేసీఆర్ని ఎందుకు వదులుకున్నామని నేడు ప్రజలు బాధపడుతున్నారన్నారు. కేసీఆర్ పాలనలో రెప్పపాటు కరెంట్ పోకుండేనని, ప్రస్తుతం తరుచూ పోతుందన్నారు. 96 బీసీ కులాలను ఏకం చేసిన గొప్ప నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించుకుని సత్తా చాటాలన్నారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా కోసం పార్లమెంట్ లో గట్టిగా పోరాటం చేస్తారన్నారు. కేసీఆర్ తయారు చేసిన ఇద్దరు నేతలే కాసాని జ్ఞానేశ్వర్ కు పోటీగా వస్తున్నారని, వారిద్దరికీ ఓటుతో బుద్ధి చెబుతా మన్నారు. 2 లక్షల రుణమాఫీ, 4 వేల పెన్షన్, రైతు బంధు ఎకరాకు 15 వేలు డిసెంబర్ 9 నాడే ఇస్తామని నేటికి ఇవ్వలేదని, గతంలో ఇచ్చిన రైతు బంధు కూడా నాలుగు, ఐదు ఎకరాల వరకే ఇచ్చారని, పెన్షన్లు రెండు వేల రూపాయలే ఇచ్చి ఒక నెల 25 వ తేదీన, మరొక నెల ఇవ్వనే లేదన్నారు. ఆగస్ట్ 15 వ తేదీన 2 లక్షల రుణమాఫీ చేస్తామని దేవుళ్ళ మీద ముఖ్యమంత్రి ఒట్టు వేస్తున్నారని,ఆ మాటలను ప్రజలు నమ్మటం లేదన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ అని, ఒక్క విద్యాలయం ఇవ్వలేదని, పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వలేదని విమర్శించారు. పాలన అనుభవం లేక రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేద్దాం..

**-డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి.**

**- ఎన్నికల ప్రచారంలో సందర్భంగా కాంగ్రెస్ కు గ్రామాల్లో మంచి స్పందన.**

**- గ్రామాల్లో కాంగ్రెస్ హయాంలో పేదలకు కట్టిన ఇందిరమ్మ ఇళ్లు ఉన్నవి.**

**- రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పలో నెట్టిందని.**

**- బీజేపీ పది సంవత్సరాలలో చేసింది ఏమి లేదు.**

పరిగి, మే 02 : (ప్రజా జ్యోతి) పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈ నెల 6 వ తేదీన సాయంత్రం 03:00 గంటలకు ఏఐసిసి కార్యదర్శి ప్రియాంకా గాంధీ, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పాల్గొంటూ తాండూర్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గురువారం పరిగి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లోకి ప్రచారానికి వెళుతున్నప్పుడు మంచి స్పందన వస్తోందని, గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు గతంలో కట్టినవి ఉన్నవి అని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం లో మరిన్ని ఇళ్లు కడుతామని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నెట్టిందని, అయినప్పటికీ మా ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లు అమలు చేసేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు తో పాటు ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు ఉచితంగా, కరెంటు ఉచితంగా, 500 కి సిలిండర్, లాంటి పథకాలు అమలు అవుతున్నాని తెలిపారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, గ్రామాలలో బడులను మరింత అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. పరిగి లోని తుంకుల్ గడ్డ లో ఇంటి స్థలాలు లేని అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇస్తాం అని అన్నారు. బీజేపీ పది సంవత్సరాలు కేంద్రంలో



అధికారం ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని పరిగిలో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ధీమ వ్యక్తం చేసారు. చేవెళ్ల పార్లమెంట్ గొంతును రంజిత్ రెడ్డి ద్వారా వినిపించేలా అందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపికి హటావో దేశ్ కు బచావో

### కాంగ్రెస్ పార్టీలో చేరిన కిషన్ నగర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు..

నందిగామ, మే 02(ప్రజాజ్యోతి) షాద్ నగర్ ఫరూఖ్ నగర్ మండలంలోని కిషన్ నగర్ గ్రామ కట్ట వేంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వీరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మీ



గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేల మీ అండగా ఉంటుంది. మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినారు ఆగస్టు 15 లోపు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి రాజకుమార్ శ్రీశైలం కాశీనాథ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల కాంగ్రెస్ ను నమ్మి మోసపోవద్దు

**పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెప్పాలి**

**మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**

**చేవెళ్ల టౌన్ లో జోరుగా బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం**

చేవెళ్ల మే 02(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని మోసపూరితమైన మాటలతో వస్తున్నారని వారిని నమ్మి మోసపోవద్దని మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం చేవెళ్ల టౌన్ లో బిఆర్ఎస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్ మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి పాల్గొని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి మోసపూరితమైన హామీలతో అధికారంలోకి



వచ్చిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాలన బాగుంటుందేమో అని కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు గెలిపించారని కానీ ఐదు నెలల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని అన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ చేతికిల పడ్డది అన్నారు. బిజెపి పార్టీ రాముని పేరుతో ఓట్లు అడుక్కోవడం ఏంటని రాముడు అందరికీ దేవుడని అన్నారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందయని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సంక్షేమాన్ని మరిచిపోయారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించి పార్లమెంటుకు పంపితే మన ప్రాంత సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావిస్తారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో చేవెళ్ల ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని కాసాని గెలిపించి ప్రాంత అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యకర్తలు నాయకులు సమిష్టి కృషితో కాసాన్ని గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ చారి, రవీందర్ యాదవ్, మద్దెల చింటు, దర్శన్, ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింలు, ఏఎంసీ డైరెక్టర్లు బుర్ల మహేష్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రాములు, దండు సత్యం, బ్యాగరి నర్సింలు, మాజీ సర్పంచ్ అంజన్ గౌడ్, కసిరే వెంకటేష్, భాస్కర్, కుమార్, రాజు, శివకుమార్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అత్తిలి రాఘవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, రాఘవేందర్ రెడ్డి, బ్యాగరి సత్యం, శేరి రాజు, రాంప్రసాద్, ఎల్లయ్య, మహేందర్, శేఖర్, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, చేవెళ్ల గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి యంజాల వినోద్

చేవెళ్ల మే 02(ప్రజా జ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి యంజాలవినోద్ కుమార్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రజాస్వామ్యానికి ఓటే పునాది, దేశ భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. డబ్బుకు,మద్యానికి



ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నది అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటం వల్లనే ఓటు హక్కు కల్పించబడిందని అన్నారు. ప్రజలందరూ తమ ఓటు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు.

## మృతుని కుటుంబానికి శ్రీనివాస్ యాదవ్ ఆర్థిక సహాయం

(ప్రజా జ్యోతి మే02/ తలకొండపల్లి) తలకొండపల్లి మండలం ఇస్రాయి పల్లి గ్రామానికి చెందిన రాచాలపల్లి లక్ష్మయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ అనారోగ్యం తో బుధవారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ టిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్



శ్రీనివాస్ యాదవ్ వారి దాహన సంస్కారానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి ఎ ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు జంగయ్య,రాజు, కిరణ్,నరేష్,శంకరయ్య, రవి, రాజు,రవి, ఏ మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జీవన్ ఫైనాన్సియల్ సర్వీస్ సర్వీస్ విలీనం

శేరిలింగంపల్లి, మే 02 (ప్రజాజ్యోతి): విలీన పథకానికి రికార్డు తేదీని ఖరారు చేసిన ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ విలీన పథకంలో పేర్కొన్న విధంగా ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ యొక్క పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్లను జారీ చేయడానికి మరియు కేటాయించడానికి ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 03 మే 2024 రికార్డు తేదీని నిర్ణయించింది ఆ బ్యాంక్ మేనేజర్ తెలిపారు.

# లింగాపూర్‌లో బీజేపీ ఇంటింటికి ప్రచారం

– జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి



**శంకరపట్నం, ప్రజా జ్యోతి:** మండల పరిధిలో నీ బిజెపి కార్యకర్తలులింగాపూర్ గ్రామంలో గురువారం ప్రచారం ముఖ్య అతిథిగా లిబిజేపిలి లిజిల్లాప్రధనకార్యదర్శిలి లిమాడలివెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధిహామీ కార్మికులకు నరేంద్ర మోడీ చేసినటువంటి సంక్షేమ పథకాలు ఇంటింటికీ ఉచితబియ్యం ఇంటింటికీ మరుగుదొడ్లు కరోనా సమయం లో అందరికి ఉచిత వ్యాక్సిన్ వైకుంఠ దామలు నర్సరీ డంపింగ్ యార్డు ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు గ్రామాల అభివృంది కీ నరేంద్ర మోడీ సహకరించారు మన కరీం నగర్ పార్లమెంటు సభ్యులు బండిసంజయ్ కుమార్ మళ్ళీ రొండో సారి కరీం నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా అధిక మెజార్టీ గెలిపించాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యాల్ని మాట్లాడుతు భారత ప్రధానిగా నరేంద్ర మోడీ కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా బండి సంజయ్ కుమార్ గెలిపించుటకు భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని లింగపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను ఓటు వేయాలని కోరారు. ఇందులో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఎంపిగా బండి సంజయ్ గారు చేసిన అభివృద్ధి మరియు స్వచ్ఛంద కార్యక్రమాలపై వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బిజేపి రాష్ట్ర కాన్సిల్ మెంబర్ దండు కొమురయ్య ఎంపీటీసీ అంతం లత బీజేపీ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జి గౌరవేని శ్రీనివాస్ కిసాన్ మోర్చ మండల ఉపాధ్యక్షులునాగండ్ల ఐలయ్యదళిత మూర్చ మండల ప్రధాన కార్యదర్శి రంజిత్ పచిమాట్ల శ్రీనివాస్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు సుధ గొని శ్రీనివాస గౌడ్ వార్డు సభ్యులు ఎలావెని రవి సీనియర్ నాయకులూ అంతం రాజిరెడ్డి బూత్ అధ్యక్షులు పచ్చిమాట్ల అనీల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి

– మండల పరిషత్ అధికారుల నిర్లక్ష్యం – మొక్కల సంరక్షణ గాలికి అగ్నికి ఆహుతి

– నిన్న పోసానిపేట నేడు దుంపేట – అగ్నికి ఆహుతి అవుతున్నా అధికారుల చర్యలు కరువు



**కథలాపూర్, మే 2(ప్రజాజ్యోతి):** గత ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి విడతల వారీగా అమలు చేస్తూ తీరొక్క మొక్కలు నాటింది. ప్రతీ గ్రామపంచాయతీకి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. మండలంలోని దుంపేట నుండి కథలాపూర్ కి వెళ్లే మార్గంలో రోడ్డుకిరువైపులా మొక్కలు నాటారు. వాటి చుట్టూ చదును చేయించి మొక్కలు ఎప్పటికప్పుడు నీటిని అందిస్తూ పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సివుంది. అయితే రోడ్డుపక్కనే ఉన్న పంట పొలాలను చదును చేసుకునే రైతులు పిచ్చిమొక్కలతో పాటు హరితహారం మొక్కలకు నిప్పుపెట్టేస్తున్నారు. ప్రతీ ఏడాది ఇదే తంతు కొనసాగుతోంది. అయితే వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్న అధికారులు వృక్ష సంరక్షణపై చర్యలు తీసుకోకపోవడం కోసమెరుపు. ఉన్నతాధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో హరితహారం అభాసుపాలవుతున్న తీరు గ్రామీణ ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించకపోవడం, వాటి నిర్వహణ పట్టించుకోవడంతో లక్షలాది రూపాయలు ఖర్చుచేసి నాటిన మొక్కలు వృథా అవుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువైందని, మొక్కలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు.

# అదనంగా బ్యాలెట్ యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు


– సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి


– నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు బీయూల అలాట్మెంట్

– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 2, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి 28 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అదనంగా అవసరమవుతున్న బ్యాలెట్ యూనిట్స్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు బీయూల సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి పలువురు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అదనంగా బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గత ఎన్నికల్లో హుజురాబాద్ లో వాడిన 610 బ్యాలెట్ యూనిట్స్ ను తెప్పించామని చెప్పారు. కరీంనగర్లో 389 బ్యాలెట్ యూనిట్స్ అందుబాటులో ఉన్నాయని, మరో 700 యూనిట్లు హైదరాబాద్ నుంచి వచ్చాయని పేర్కొన్నారు. ఈ మేరకు వీటన్నింటిని కలుపుకొని ఫస్ట్ టైం సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్స్ ను పకడ్బందీగా అలాట్మెంట్ చేశామని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గానికి 497, చొప్పదండికి 412, మానకొండూర్ కు 399, హుజురాబాద్ నియోజకవర్గానికి 385 బ్యాలెట్ యూనిట్స్ కేటాయించామని పేర్కొన్నారు. పక్కగా ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ కే మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడుపు మోహన్, బీఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, ఎంఐఎం, టిడిపి, సిపిఎం నాయకులు బర్కత్ అలీ, కళ్యాడపు ఆగయ్య, మిల్కురీ వాసుదేవ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## నల్లచట్టాలుతో ఇబ్బంది..

# బీజేపీ ఏమొఖంతో ఓట్లు అడుగుతారు

- జమ్మికుంటకి మోడల్ స్కూల్, తిరుపతి రైలు తెచ్చిన
- బ్రిడ్జి పూర్తి చేసి, అధునాతన రైల్వే స్టేషన్ ఏర్పాటు
- ఆగస్టు15లోపు 2లక్షల రుణమాఫీ చేస్తాం
- ఎంపీ అభ్యర్థి గెలిస్తే.. ప్రణవ్ గెలిచినట్టే
- మంత్రి పొన్నం ప్రభాకర్





**జమ్మికుంట, మే2( ప్రజా జ్యోతి):** దేశంలో నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల నడ్డి విరిసిందని ఇప్పుడు ఏ ముఖంతో వచ్చి బిజెపి ఓట్లు అడుగుతుందని మంత్రి ఉన్న ప్రభాకర్ అన్నారు..హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేం1దర్ రావు గెలుపు లక్ష్యం గా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న పొన్నం మాట్లాడుతూ మే 13 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు కి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు..మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ లో గెలవకున్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చారు.. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీ లు ఇచ్చామని వాటిని అమలు చేస్తున్నాం అన్నారు..బిజెపి అధికారంలోకి రాక ముందే బీజేపీ నల్లధనం తెచ్చి ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు..వచ్చాయా..? ఆలోచించి బిజెపి కి ఓటు వేయాలని అన్నారు..సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు..రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు..తెలంగాణ విభజన హామీలు అమలు చేయలేదు..నల్ల చట్టాలు తెచ్చి ఇబ్బందులు పెట్టారు .ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని హెద్దేవా చేశారు.బండి సంజయ్ నియోజకవర్గంలో తిరగక.. ఎక్కడ అభివృద్ధి చేయక అక్షింతలు పంచి రాముడి ఫోటో పెట్టీ ఓట్లు అడుగుతున్నారు..10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉండి ఈ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ 5 ఏళ్లు ఉండి ఎం చేశారు..తను ఎంపిగా ఉన్నప్పుడు జమ్మికుంట మండలానికి మోడల్ స్కూల్ తెచ్చిన, కస్తూర్బా పాఠశాల ఇచ్చిన ,అధునాతన రైల్వే స్టేషన్ తెచ్చిన ,ఫైర్ స్టేషన్ తెచ్చిన , బోర్లు వేశా.. తిరుపతి రైలు తెచ్చిన అన్నారు..బ్రిడ్జి పూర్తిచేసిన.. పని చేయడానికి దైర్యం ఉండాలి. బండి సంజయ్ వాళ్ల నాన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో టీచర్ అంట ఇంటర్వ్యూలో చెప్తున్నాడని గుర్తు చేశారు. రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి.. ఆలోచన ఉంది..దానికి తోడు మేమున్నాం అని ఆయన భరోసా ఇచ్చారు..7 నియోజకవర్గాల్లో నలుగురం ఎమ్మెల్యేలము ఎంపి గెలిస్తే మీ సమస్యలు పరిష్కరిస్తాము..2004-14 మధ్య ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాం..బిఆర్ఎస్ లాగా డబుల్ బెడ్రూమ్, దళిత బంద్ 3 ఎకరాలు ఇస్తా అని మోసం చేయలేదు అన్నారు..ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం అందిస్తున్నాం..500 కి గ్యాస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..ఎన్నికలు కాగానే రేషన్ కార్డులు ఇస్తామని,నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నామని,ఇందిరమ్మ ఇళ్ల పేరు మీద 5 లక్షలు ఇస్తున్నామని అన్నారు...ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు..బిఆర్ఎస్ బీజేపీ లకు ఓటు వేసి వృదా చేసుకోవద్దు.. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ వొడితల ప్రణవ్ పేపర్ -1 లో ఫెయిల్ అయ్యాడని, ప్రణవ్ ఓడిపోయాడు , పేపర్ - 2 ప్రణవ్ నీ గెలిపించాలని,ఎంపీ అభ్యర్థి రాజేందర్ ని గెలిపిస్తే ప్రణవ్ గెలిచినట్టే అన్నారు..రాజ్యాంగం మార్చి ఎస్సి, ఎస్టీ,బీసీల రిజర్వేషన్లు తీసేసి అంబేద్కర్ విగ్రహాల తీసేసా కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు గారినీ గెలిపించండి అని అన్నారు...

# గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో ప్రణవ్ నయా జోష్

- రోజు రోజు పెరుగుతున్న చెరికలు
- ఖాళీ అవుతున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు
- కాంగ్రెస్ ప్రచారంలో మార్క్ చూపిస్తున్న ప్రణవ్
- కార్యకర్తలలో జోష్ పెంచుతున్న యువనేత
- నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, మే2( ప్రజా జ్యోతి):** మండుటెండలు దంచి కొడుతున్న సమయంలోనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు గెలుపే లక్ష్యం గా అదే మండుటెండల్లో ఎండకు తగ్గట్టుగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తన స్పీచ్ తో సభకు వచ్చిన ప్రజలను ఉత్సాహ పరుస్తున్నారు..గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే తమ ప్రభుత్వం ఏం చేసిందో,చేసిన ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరించి చెప్తున్నారు.ప్రణవ్ కి యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉండడం దానికి తగ్గట్టుగా అందరినీ కలుపుకొనిపోయే ప్రణవ్ ఈ సారి హుజురాబాద్ నుంచి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఎక్కువ మెజారిటీ వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చెస్తున్నారు...తన మాటలతో ప్రచారాన్ని మరింత వేడెక్కించారు.గురువారం వీణవంక,నాగంపేట ఇల్లందకుంట ప్రచారంలో ప్రణవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే ఎన్నికలని,బిజెపి పార్టీ తనకు నచ్చని వారిని ఈ.డి,సిబిఐ పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్నారని,రైతులకు రుణమాఫీ చేయలేని బిజెపి పార్టీ,బడా బాబులకు మాత్రం లోన్ మాఫీలు చేస్తుంది అని దుయ్యబట్టారు.మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేసి తామంటే ఏమిటో చెప్పామని అన్నారు.ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని సీఎంగా సవాల్ చేసిన దమ్మున్న లీడర్ రేవంత్ రెడ్డి అని అన్నారు.టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చిన కేసీఆర్ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులే కరువైన స్థితిలో ఉన్నారని అన్నారు. సెంటిమెంట్ రాజకీయాలు మరల నియోజక వర్గంలో పనిచేయవు అని అన్నారు.బిఆర్ఎస్,బిజెపి రెండు పార్టీలు దొందు దొందే అని వాటికి ఓటు వేస్తే ఏం ప్రయోజనం ఉండదని అన్నారు.ఈసారి హుజురాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మెజారిటీ తీసుకువచ్చి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.

# టీయూడబ్ల్యూజే హెచ్-143 ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

– అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్



**వేములవాడ, మే 2, (ప్రజాజ్యోతి):** టియూడబ్ల్యూజే హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లయాక్ పాషా అధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య నేతృత్వంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులుగా తాహర్ పాషా,గుమ్మడి శ్రీనివాస్, సయ్యద్ లాయక్ పాషా, సయ్యద్ రసూల్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా జితేందర్ రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా మారుపాక శ్రీహరి, క్యాషియర్ గా నేరెళ్ల కమలాకర్, జాయింట్ సెక్రటరీగా కృష్ణారెడ్డి,సంటి రాజేందర్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా విష్ణు,బోనాల రవి, ప్రచార కార్యదర్శిగా రియాజ్, అనిల్,కార్యవర్గ సభ్యులుగా జిల్లా రమేష్, రజనీకాంత్, పరశురాం, సంతోష్, రవి, ప్రవీణ్, శ్రీనివాస్, గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ నియమానికి సహకరించి తమకు భాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఫిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్యలకు సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తామని పేర్కొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నాం

– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల,మే 02,(ప్రజాజ్యోతి):** సాధారణ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీకీ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా మండలంలోని తుర్కాశినగర్, నమిలికొండ, శ్రీరాములపల్లి, తిప్పాయిపల్లి,న ల్లగొండ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించే బాధ్యత కాంగ్రెస్ పై ఉందని,అధికారం వచ్చిన 3 నెలల్లోనే తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. సందర్భంగా వివిధ పార్టీ నుండి వచ్చిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్,ఎంపీపీ మేనేని స్వర్ణలత,మాజీ డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు



**ఇల్లంతకుంట మే 2 ( ప్రజా జ్యోతి)** మే 5వ తేది నుండి 31 తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన , క్రీడల శాఖ సౌజన్యంతో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో బాల,బాలికలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా ఉదయం వ్యవసాయ మార్కెట్ ప్రక్కన మైదానంలో, సాయంత్రం ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో కబడ్డి, వాలీబాల్, క్రికెట్, అథ్లెటిక్స్ ఆటలలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. బాల ,బాలికలు అందరూ ఇట్టి ఉచిత శిక్షణ శిభిరాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు యం.రాజు9440445922:నర్రా శ్రీనివాస్9441170270 సానబాబు9440350422: శివరామ్ 9885796519: శ్రీనివాస్ 9966374646: అరవింద్ 9505086878.

## 1 లక్ష 53 వేలు

# అంజన్న ముడుపుల ఆదాయం





**మల్యాల, మే 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయస్వామికి చిన్న జయంతి సందర్భంగా దీక్షాస్వాములు భక్తులు భక్తితో సమర్పించిన ముడుపులను గురువారం విప్పగా 1,53,461 రూ ఆదాయం వచ్చినట్లు ఆలయాలు కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఈవో చంద్రశేఖర్ ఏఈఓ అంజయ్య ఆలయ అధికారులు సిబ్బంది సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## మై వేములవాడ

# ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినికి సన్మానం



**వేములవాడ, మే 2, (ప్రజాజ్యోతి):** కరీంనగర్‌కు చెందిన కొలిపాక గీత–జయశంకర్ ప్రసాద్ దంపతుల కూతురు కొలిపాక సహన 759 ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని సహనను శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో ఎంతో కష్టపడి చదివితే గాని ఇంత మంచి ర్యాంకు సాధించడం సాధ్యంకాదని, మగపిల్లలతో పాటు సమానంగా పోటీపడి ర్యాంకులు సాధించడం విశేషం అని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండి ఈ పోటీ ప్రపంచంలో ఇంకా ఎన్నో ఉన్నత ర్యాంకులు సాధించాలని, ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు విలువైన సమయాన్ని వృదా చేయకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదవాలన్నారు.ఈ కార్యక్రమంలో సహన కుటుంబ సభ్యులతో పాటు ట్రస్ట్ సభ్యులు వున్నారు.

## గుజరాత్ పెత్తనం.. తెలంగాణ ఆత్మగౌరవం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ విడుదల చేయనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి దీన్ని ఆవిష్కరించనున్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే.. రాష్ట్రానికి ఏం చేస్తామనేదాన్ని ఆయన వెల్లడించనున్నారు. విభజన హామీల అమలు, ప్రత్యేక కారిడార్లు, ఇంటర్నేషనల్ స్కూళ్లు తదితర అంశాలకు ఇందులో చోటు కల్పించనున్నట్లు సమాచారం. ఇప్పటికే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ 'న్యాయ్ పత్ర' పేరుతో మ్యానిఫెస్టోను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే మేలు ఏమిటన్నది చెప్పబోతున్నారు. అలాగే బిజెపి పదేళ్లుగా తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డని ప్రచారం చేస్తున్నారు. అంతేగాకుండా 'గుజరాత్ ఆధిపత్యానికి.. తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరు ఇదని అన్నారు. కుట్రలకు పాల్పడుతున్న భాజపాకు నిజాం, రజాకార్లకు పట్టిన గతే పడుతుంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఘాటుగానే హెచ్చరిస్తున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన జనజాతర సభలో, చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని లింగంపల్లిలో, మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలోని మూసాపేట, కూకట్‌పల్లిలలో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. ఆయా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. 'ఈ సారి జరిగే లోక్‌సభ ఎన్నికలు ఆషామాషీవి కావు. గతంలోకంటే భిన్నమైన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. 400 సీట్లు గెలవడం ద్వారా రిజర్వేషన్లను ఎత్తివేసి అదానీ, అంబానీల కు దేశాన్ని అమ్మాలని భాజపా కుట్ర చేస్తోంది. ఊరూరా బీసీ, ఎస్సీ, ఎస్టీలను జాగృతం చేస్తున్నానని.. పగబట్టి నన్ను అత్యవసరంగా అరెస్టు చేయాలని దిల్లీలో కేసు పెట్టారు. ఒకవేళ నేను మాట్లాడింది తప్పయితే.. తెలంగాణకు చెందిన బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, కిషన్‌రెడ్డిలు ఇక్కడి పోలీసు స్టేషన్లలో ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. దిల్లీ పోలీసులతో మనల్ని భయపెట్టాలని చూస్తున్నారు. భాజపా నేతల వద్ద ఈడీ, ఐటీ, సీబీఐ ఉండొచ్చు. కానీ, నా దగ్గర నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలున్నారు. 50 లక్షల మంది తెలంగాణ యువత ఉన్నారని అంటూ తెలంగాణ ఆత్మగౌరవ నినాదం ఎత్తుకున్నారు. మోదీ ప్రధానిగా కాకుండా గుజరాత్ వ్యక్తిగా తెలంగాణకు వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు.. మనల్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు.. ఎన్నికల సమయంలో వస్తే ఈ ప్రాంతానికి ఏం ఇస్తారో.. ఏం చేస్తారో చెప్పాలి. వాళ్లు అవి చెప్పడం లేదు. గతంలో బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అన్నింటినీ పక్కన పెట్టారు. అయిదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని.. అయిదేళ్లయినా ఇవ్వలేదు. నేనూ స్వయంగా కలిసి పలు సమస్యలపై విన్నవించా. ప్రధాని వీటన్నింటిపై మాట్లాడతారని అనుకున్నా.. కానీ, మాట్లాడలేదు. దేశంలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటున్నారు.. కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటే.. మేంతెచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయడమేనా? తెలంగాణ ప్రజలు ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓట్లు వేయాలి. పక్క ఊరతను మనల్ని అవమానిస్తే ఊరుకుంటామా? మనకు విభేదాలు, భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు.ఊరందరం ఏకమవ్వాల్సిన సమయమిది. అంటూ ప్రచారంలో కొత్త ఎత్తుగడలను అందుకున్నారు. మోదీజీ.. ప్రధానిగా మీకు ప్రజలు బాధ్యతనిచ్చింది రేవంత్‌రెడ్డిని పోలీసు స్టేషన్‌లో వేయడానికేనా? ఆధిపత్యం చెలాయించి అన్యాయంగా రాజ్యాలు ఏలాలనుకుంటే నిజాం నవాబుకు ఏ గతి పట్టిందో కనుక్కోండి. రజాకార్లకు ఏ పరిస్థితి ఎదురైందో తెలుసుకోండి. రేవంత్‌ను అడ్డుకోవాలంటే దిల్లీలో కేసులు పెట్టి వారం రోజులు తీసుకుని వెళ్లండంటూ మోదీకి కేసీఆర్ చెప్పారేమోనని అనుమానం వస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికీ గాడిదగుడ్డును పంపించిన మోదీకి ఓట్లేద్దామా? అన్ని పథకాలు ఇచ్చిన కాంగ్రెస్‌కు వేద్దామా అని ఓటర్లను ప్రశ్నిస్తున్నారు. గుజరాత్ ఆధిపత్యానికి.. తెలంగాణ ఆత్మగౌరవానికి పోటీ ఇది. తెలంగాణ పౌరుషం గెలుస్తుందో.. గుజరాత్ ఆధిపత్యం గెలుస్తుందో చూద్దాం. ఆ రాష్ట్రం నుంచి వచ్చి నా రాష్ట్రం నడిగడ్డ మీద ముఖ్యమంత్రిని బెదిరిస్తుంటే చూస్తూ తెలంగాణ సమాజం ఊరుకోదు. ఖబడ్దార్ ప్రధానమంత్రి గారూ..! నా ఊరికి వచ్చి నన్నే బెదిరిస్తారా? నేనేం మాట్లాడాను.. రిజర్వేషన్లు రద్దు చేయవద్దని కోరా. రాజ్యాంగాన్ని మార్చవద్దన్నా. మీకు నచ్చితే నా మాట వినండి. నచ్చక పోతే రిజర్వేషన్లు రద్దుచేస్తామని చెప్పి ఓట్లు అడగండని అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న సవాళ్లు ఇప్పుడు జనంలో బాగా నాటుకు పోతున్నాయి.

## 6న తాండూరులో ప్రియాంక ప్రచారం


మొదటిపేజీ తరువాయి..

నిర్వహించేందుకు కాంగ్రెస్ చర్యలు చేపట్టింది. కాగా, ప్రియాంక గాంధీ వరుసగా 6, 7, 8 తేదీల్లో తెలంగాణలో పలు నియోజకవర్గాల్లో ప్రియాంకగాంధీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

## నేటిరాత్రికి తిరిగి కేసీఆర్ బస్సు యాత్ర

మొదటిపేజీ తరువాయి..

బస్సు యాత్రను బీఆర్ఎస్ శ్రేణులు రీషెడ్యూల్ చేశాయి. ఈ నెల 3వ తేదీన శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షో ముందు ప్రకటించిన విధంగానే యథావిధిగా కొనసాగనుంది. శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత కేసీఆర్.. పెద్దపల్లి జిల్లా రామగుండంలో రోడ్ షో నిర్వహిస్తారు. అనంతరం అక్కడే బస చేయనున్నారు. శనివారం సాయంత్రం మంచిర్యాలలో రోడ్ షో, 5వ తేదీన సాయంత్రం జగిత్యాలలో రోడ్ షో నిర్వహిస్తారు. 6వ తేదీన సాయంత్రం నిజామాబాద్ రోడ్ షో, 7వ తేదీన కామారెడ్డి రోడ్ షో.. అనంతరం మెదక్ లో రోడ్ షోలో పాల్గొంటారు. ఈ నెల 8వ తేదీన నర్సాపూర్ అనంతరం పటాన్ చెరులో రోడ్ షో నిర్వహిస్తారు. నెల 9న సాయంత్రం కరీంనగర్ లో గులాబీ బాస్ బస్సుయాత్ర, సాయంత్రం రోడ్ షో ఉంటుంది. 10వ తేదీన చివరి రోజు సిరిసిల్లలో రోడ్ షో అనంతరం సిద్ధిపేటలో బహిరంగ సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగియనుంది. కాగా,



సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గానూ కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించింది. ఏప్రిల్ 5న కేసీఆర్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ తో పాటు, తమ పార్టీ నేతలను ఉద్దేశించి అభ్యంతరకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత నిరంజన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అది ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఈసీ.. కేసీఆర్ నుంచి సైతం వివరణ సేకరించింది. తెలంగాణ మాండలికాన్ని స్థానిక అధికారులు పూర్తిగా అర్థం చేసుకోలేకపోయారని ఆయన వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని ఈసీ.. గులాబీ బాస్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని భావించి చర్యలు తీసుకుంది. బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్ షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు ఈ నిషేధం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని స్పష్టం చేసింది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఈసీ అధికారులు కేసీఆర్ బస్సు యాత్ర వద్దకు చేరుకుని నోటీసులు అందించగా.. ఈసీ సూచన మేరకు బుధవారం రాత్రి 8 గంటల ముందుగానే కేసీఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలోని తన నివాసానికి వెళ్లిపోయారు. ఈసీ గడువు ముగిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం 8 గంటల తర్వాత మళ్లీ బస్సు యాత్ర కొనసాగించనున్నారు.

## అభ్యర్థుల్లో టెన్షన్.... టెన్షన్..!

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామినేషన్ రోజు హాజరై ఏర్పాటు చేసిన బహిరంగ సభలోఅసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాష్ట్రం ఏర్పడిన సుమారుగా 4 నెలల కాలంలో ఆలోచనలో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారని, రానున్న రోజుల్లో మరల బిఆర్ఎస్ పక్షాన నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే దేశంలో ప్రభుత్వ ఏర్పాటుకు కీలకం కావడం ఖాయమని, ప్రజలు ఆలోచించి

దాదాపుగా హామీలను అమలు చేశామని మిగిలిన హామీలను ఆగస్టు 15 లోపు అమలు చేస్తామని కోరారు. ప్రజల చేత ఏర్పడిన ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలిచి కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని అయ్యేందుకు సహకరించాలని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం మహబూబాబాద్ పార్లమెంటు అభివృద్ధికి చేసింది శూన్యమని, రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. అసలు బిజెపికి మహబూబాబాద్ లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అదేవిధంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను ఆదరించాలని కోరుతూ బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ లో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ప్రజలను కోరారు. గత రెండు పర్యాయాలు మహబూబాబాద్ ఓటర్లు బిఆర్ఎస్ కు విజయాన్ని అందించారని, మరల అదే పునరావృతం చేయాలని కోరడం జరిగింది. రాష్ట్రంలో రెండు దఫాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని, కాంగ్రెస్ మాయమాటలకు తోడు రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నారని, బీఆర్ఎస్ ను ఎందుకు గెలిపించలేదని నిర్ణయం తీసుకొని బిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. ఇక బిజెపి అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ గెలుపు కోసం ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా బహిరంగ సభలో గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, అవినీతికి పాల్పడుతున్నారని తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. దేశంలో బీజేపీకి 400 సీట్లు రావడం పక్కా అని, బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ ను ఆదరించాలని కోరారు. గత 10 ఏళ్ళుగా దేశంలో ఎలాంటి అవినీతి ఆరోపణలు, కుంభకోణాలు లేకుండా మోదీ నాయకత్వంలో ప్రజారంజక పాలన కొనసాగుతుందని ప్రజలకు వివరించారు. కాగా ఆయా పార్టీల అభ్యర్థులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ముఖ్య నేతలు, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నేతలు, కార్యకర్తలతో ఎవరికి వారే అనుకూలంగా తమ హయాంలో రూ. కోట్లతో అభివృద్ధి చేశామని ప్రచారం చేస్తూ ప్రజలను ఆలోచింపజేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ప్రజలు అగ్రనేతలు, మాజీ, తాజా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు, అభ్యర్థుల మాటలు నమ్ముతారా లేక ఆలోచించి ఓటుతో తమ సమాధానం చెబుతారా అనేది తెలియాల్సి ఉంది. మహబూబాబాద్ ఓటర్లు ఏ పార్టీకి అండగా నిలిచి, ఎవరిని ఆదరించి విజయతీరాలకు చేర్చుతారనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి ఉండాల్సిందే

## ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి..

డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆమర తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమయింది. కాగా, ఈ నియోజకవర్గం పరిధిలో **4,61,806** మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ ఉపఎన్నికకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. అభ్యర్థులు నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది.

## ముగ్గురి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

గురువారం ముగ్గురిని అరెస్ట్ చేసి హైదరాబాద్ సీపీఎస్‌కు తరలించారు. కాగా రిజర్వేషన్లపై గురువారం విచారణ చేపడతామని తెలిపింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే ఈ నోటీసులపై సీఎం



కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించారన్న వివాదం నేపథ్యంలో 'డీప్‌ఫేక్' వీడియోలపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నందున డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని, ప్రసారాన్ని అరికట్టేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని న్యాయవాదుల బృందం ఈ పిల్‌లో కోరింది. సీనియర్ న్యాయవాది జయంత్ మెహతా బుధవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్‌సింగ్ అరోరాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు ఈ పిటిషన్ గురించి ప్రస్తావించారు. డీప్‌ఫేక్ వీడియోలపై ఫిర్యాదు చేసినప్పటికీ ఈసీ స్పందించలేదన్నారు. ఎన్నికల వేళ చక్కర్లు కొడుతున్న డీప్‌ఫేక్ వీడియోలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం పిటిషన్ సక్రమంగా ఉంటే రేవంత్‌రెడ్డి స్పందించారు. బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేయత్నం

మొదటిపేజీ తరువాయి..

నీరుగార్చేందుకు ప్రయత్నించారన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఇందులో కరీంనగర్ మంత్రి హస్తం ఉందన్నారు. అనేక ఆరోపణలపై సిట్‌లు వేయడం.. మూసివేయడం సాధారణంగా మారింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు చెప్పారు. ఇందులో నేను, రేవంత్‌రెడ్డి కూడా బాధితులమే. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోంది. నా కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఇందులో హరీశ్‌రావు కూడా బాధితుడే. 317జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో నన్ను అరెస్టు చేయడానికి కారణం ఫోన్ ట్యాపింగ్. దీంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు వాస్తవాలను పెట్టడం లేదు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలి. సీబీఐకి ఇవ్వకపోతే ఈ కుంభకోణంతో హస్తం పార్టీకి సంబంధం ఉన్నట్లే' అని బండి సంజయ్ అన్నారు.

వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది .. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని.. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని గుర్తు చేసారు. రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ కన్ఫెష సర్టి÷డ్ కాపీని బండి సంజయ్ మీడియాకు ప్రదర్శించారు. ఫోన్ ట్యాపింగ్ లో తాను, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బాధితులమని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడింది, ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్ కు కేసీఆర్ గుంజుకొచ్చేలా చేశాననే కోపంతో నన్ను టార్గెట్ చేశారన్నారు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని చెప్పారని.. నేను వాడే సిమ్ కార్డును డూప్ సిమ్ తీసుకుని నా ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్నారు. మా ఇంటి వద్దనున్న పెట్రోల్ బంక్ సమీపంలో, టెంపుల్ సమీపంలో వాహనాలను ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు కరీంనగర్ లో మకాం వేసి మా ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. రాధాకిషన్ రావు ప్రతిమ హోటల్ లోని 314 రూంలో ఉంటూ తన ఫోన్ తో పాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయడంతో వాళ్లు పైసలు పట్టుకున్నారని గుర్తు చేశారు. ఇదంతా కేసీఆర్ తో జిల్లా మంత్రి కుమ్మక్కై సాగించిన కుట్ర ఇదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అసలు నిందితుడు, ప్రభాకర్ రావు వియ్యంకుడి ద్వారా ఈ తతంగమంతా నడిపారన్నారు. అసలు కథ ఏందంటే ప్రభాకర్ రావు వియ్యంకుడు అశోక్ రావు



ద్వారానే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తున్నారని స్పష్టం చేసారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు టిక్కెట్ రావడానికి ప్రధాన కారకుడు ప్రభాకర్ రాన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు కాంగ్రెస్ కు సంబంధం లేదు.. ఆయన కార్యకర్త కానేకాదు... ఏనాడు ఉద్యమాల్లో పాల్గొనలేదు..అసెంబ్లీ ఎన్నికల నుండే రాజేందర్ రావును ప్రభాకర్ రావు తెర ముందుకు తీసుకొచ్చారన్నారు. కోట్ల రూపాయలు రాజేందర్ రావు ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బులు ఇప్పించారని బండి సంజయ్ ?రోపించారు. రాష్ట్ర వ్యవహారాలు చూసే కాంగ్రెస్ నేతలకు కూడా కోట్ల రూపాయలు ముట్టజెప్పించారని.. కరీంనగర్ పార్లమెంట్ టిక్కెట్ వేరొకరు ఆశిస్తున్నప్పటికీ.. ఆయనకు సీఎంకు పూర్తి మద్దతు ఇచ్చినప్పటికీ ఈ తతంగం నడపడంవల్లే ఆయనకు టిక్కెట్ రాలేదన్నారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఈ విషయం తెలియదా? డబ్బులు ముట్టజెప్పారనే దీనిపై స్పందించడం లేదా? చెప్పాలన్నారు. కేసీఆర్ ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చిన తరువాత కూడా ఇప్పటి వరకు కేసీఆర్ పై చర్యలెందుకు తీసుకోలేదో చెప్పాలన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు

మొదటిపేజీ తరువాయి..

మే 4 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ కూడా టీఎస్‌బీఐఈ ఖాతాకు అదే తేదీలోగా ఫీజులు చెల్లించాలని సూచించింది. తెలంగాణలో మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి 12 వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయి.

## తెలంగాణలో ట్రిబుల్ ఆర్ ట్యాక్స్


మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. అంటే రాహుల్, రేవంత్ రియల్ ఎస్టేట్ దందా అంటూ ఎద్దేవా చేశారు. బిల్డర్లు, రియల్టర్ల నుంచి 6 వేల కోట్లు ట్యాక్స్ వసూలు చేసింది వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. బిల్డర్ల నుంచి నేరుగా డబ్బులే వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ డబ్బులను ఢిల్లీకి పంపుతున్నారని అన్నారు. ఇక్కడ వసూలు చేస్తున్న ట్యాక్స్‌ను చూసి బిల్డర్లు, రియల్టర్లు తెలంగాణకు రావాలంటేనే బయపడే పరిస్థితి నెలకొందన్నారు. త్వరలో రేవంత్ రెడ్డి వసూలు చేస్తున్న మరో ట్యాక్స్ బయటపెడుతానన్నారు. డీకే శివకుమార్ బాటలో నడుస్తున్న రేవంత్ ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాన్నారు.

## 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం

**ఇంతలా చేసిన వాడికి ఓటెందుకు వేయాలో అడగండి**
**ఎన్నికల ప్రచారంలో రాహుల్ పిలుపు**

శివమొగ్గ,మే2: మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని , వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు . అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మోస్ట్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు. ' ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి , వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార సంఘటన. ఓట్ల గురించి వాళ్లు అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోడీ మద్దతు పలికారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బీజేపీకి చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకు ప్రధాని మోడీ , అమిత్‌షా సహా బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎంపీ ప్రజ్వల్



రేవణ్ణ, ఎమ్‌ఎల్ఎ రేవణ్ణపై లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్ ) ఏర్పాటు చేసింది. కేసు విచారణకు హాజరు కావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావాలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తు బృందం , ఆయనపై తాజాగా లుక్‌అవుట్ నోటీస్ జారీ చేసింది.

## ఇండియా కూటమి అధికారంలోకి రావడం తథ్యం

బిజెపి పాలి రాష్ట్రాల్లో ప్రభుత్వాల కూలడం ఖాయం
ఫిరాయింపులను అరికట్టేందుకు షెడ్యూల్ 10ని సవరిస్తాం
సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా వెల్లడి

పనాజి,మే2: లోక్‌సభ ఎన్నికల తరువాత కేంద్రంలోకి ఒకసారి ఇండియా కూటమి అధికారం లోకి రాగానే బీజేపీ నేతృత్వం లోని 10 నుంచి 15 రాష్ట్రాల ప్రభుత్వాలు కూలిపోతాయని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా గురువారం జోస్యం చెప్పారు. బహుశా జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఇది జరుగుతుందన్నారు. అదే విధంగా పార్టీ ఫిరాయింపులను అరికట్టడానికి, ఫిరాయించిన వారిని అనర్హులను చేయడానికి వీలుగా రాజ్యాంగం లోని 10 వ షెడ్యూల్‌ను ఇండియా కూటమి సవరిస్తుందని చెప్పారు. దేశం మొత్తం మీద ఫిరాయింపులను ప్రోత్రహిస్తూ ప్రజాస్వామ్యాన్ని బీజేపీ అపహాస్యం చేస్తోందని విమర్శించారు. గోవాలో ఎన్నికల ర్యాలీలో పాల్గొనడానికి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వచ్చినప్పుడు ఫిరాయింపులను అరికట్టగలిగే రాజ్యాంగం లోని 10 వ షెడ్యూల్ గురించి ప్రశ్నించాలని మీడియాకు సూచించారు. కర్ణాటక ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక కేసు గురించి అడగ్గా ఇది ప్రపంచం మొత్తం మీద లైంగిక దాడి జరిగిన అతిపెద్ద కేసుగా పేర్కొన్నారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తోసహా ప్రతి నాయకుడు దీన్ని ఖండించవలసిందేనని పేర్కొన్నారు. ' ప్రజ్వల్ పాస్‌పోర్టును రద్దు చేసి తిరిగి భారత్‌కు అతడిని రప్పించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే ' అని అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967